

తెలంగాణ హెచ్చరిక

ప్రతి వార్త సంచలనం



హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 275 మంగళవారం 10 నవంబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

తెలంగాణలో బియ్యం ధరల నియంత్రణకు చర్యలు



ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో నిత్యవసర వస్తువుల ధరలు భారీగా పెరిగాయి. బియ్యం ధరలు ఆకాశాన్ని తాకాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలో బియ్యం ధరల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కనిష్ఠంగా కిలో బియ్యం ధర రూ.66గా.. గరిష్ఠంగా రూ.79గా నిర్ణయించింది. - మిగతా2లో

జిల్లాల్లోనే పూర్తి వైద్య సేవలు అందించడమే లక్ష్యం



తెలంగాణ వైద్య విధాన పరిషత్ పునర్వ్యవస్థీకరణపై మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష

ప్రతి జిల్లాలో డీసీహెచ్ఎస్ కార్యాలయాల ఏర్పాటుపై విస్తృత కసరత్తు

కమ్యూనిటీ, ఏరియా, జిల్లా ఆసుపత్రుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

ఆర్థిక మాంద్యం, ఉద్యోగాల కోత, రియల్ ఎస్టేట్ సంక్షోభమే ప్రధాన కారణాలు

విస్కీ, విందులతో పెరిగిన సాన్నిహిత్యం

2025 కంప్యూటెక్స్ సందర్భంగా మరోసారి కలిసి కనిపించిన జంట

ఎన్విడియా భాగస్వామ్య సంస్థలో కీలక పదవిలో ఆలిస్

రెండేళ్లలో 4.8 బిలియన్ డాలర్ల చిప్‌ల కొనుగోలు!



2024లో తైవాన్ విందులో జెన్సన్, ఆలిస్ పరిచయం

విస్కీ, విందులతో పెరిగిన సాన్నిహిత్యం

ఎన్విడియా భాగస్వామ్య సంస్థలో కీలక పదవిలో ఆలిస్

రెండేళ్లలో 4.8 బిలియన్ డాలర్ల చిప్‌ల కొనుగోలు!





రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి 6 నెలల జైలు శిక్ష

రూ.2 వేల జరిమానా విధించిన హైకోర్టు

కోర్టు ధిక్కరణకు పాల్పడినట్లు నిర్ధారణ

60 రోజుల్లో నిర్ణయం తీసుకోవాలని గతంలో ఆదేశం

గడువు దాటినా స్పందించకపోవడంతో కలెక్టర్ పై చర్యలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిస్తేనే అభివృద్ధి సాధ్యం

కరీంనగర్‌లో రూ.4 కోట్ల అర్బన్ డెవలప్‌మెంట్ పనులకు శంకుస్థాపన

కేంద్రమంత్రి బండి సంజయ్, మంత్రి పొన్నం ప్రభాకర్ సంయుక్తంగా ప్రారంభం

కరీంనగర్ డంప్ యార్డు సమస్యను పరిష్కరిస్తామని మంత్రుల హామీ



కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



పార్టీ కార్యకర్త అంత్యక్రియలకు వెళుతుండగా పరిగి వద్ద అడ్డుకున్న వైనం

రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ముందస్తుగా అరెస్టు చేసినట్లు వెల్లడి

హైదరాబాద్‌ను వణికిస్తున్న వాయు కాలుష్యం



ప్రమాదకరంగా 410కి చేరిన ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్

ఐటీ కారిడార్‌లోని పలు ప్రాంతాల్లో అత్యధిక కాలుష్యం

సాధారణం కంటే నాలుగు రెట్లు పెరిగిన పీఎం 2.5 స్థాయిలు

వాహనాలు, నిర్మాణాలే ప్రధాన సమస్యగా గుర్తింపు

తెలంగాణలో బియ్యం ధరల నియంత్రణకు చర్యలు

ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో నిత్యవసర వస్తువుల ధరలు భారీగా పెరిగాయి. బియ్యం ధరలు ఆకాశాన్ని తాకాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలో బియ్యం ధరల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కనిష్ఠంగా కిలో బియ్యం ధర రూ.66గా.. గరిష్ఠంగా రూ.79గా నిర్ణయించింది. హెచ్‌ఎంటీ, జేఎస్‌ఆర్ బియ్యం గరిష్ఠ ధర రూ.79గా నిర్ణయించినట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ వెల్లడించింది. కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచితే చర్యలు తీసుకుంటామని బియ్యం వ్యాపారులు, రైస్ మిల్లు యజమానులను హెచ్చరించింది. ధ్రీ ఖచీవీ ధర రూ.66, తెలంగాణ సోనా రూ.74, ఎమీ రకం రూ.79గా నిర్ణయించినట్లు వెల్లడించింది.

బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వలపై కఠిన చర్యలు: చీఫ్ రేషనింగ్ ఆఫీసర్

రాష్ట్రంలో బియ్యం కొరత పై వస్తున్న వార్తలు అవాస్తవమని చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. బియ్యం బస్తాపై ఎమ్మార్పీ దాటితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. కృత్రిమ కొరత సృష్టించే దళారులపై నిఘా ఉంచామని అన్నారు. బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వల పై కఠిన చర్యలు తీసుంటామని హెచ్చరించారు.పదేపదే అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని ఆయన స్పష్టం చేశారు. రిటైలర్లకు నేరుగా రైస్ మిల్లర్ల నుంచి బియ్యం సరఫరా చేస్తామని ప్రకటించారు. 25 కిలోల బస్తాపై 26 కిలోల స్టిక్కర్ వేస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు. నకిలీ ఎమ్మార్పీ స్టిక్కర్లతో అధిక ధరలకు బియ్యం విక్రయిస్తే కేసులు పెడతామని తెలిపారు. BPT, ఖచీవీ బియ్యం కిలో గరిష్ట ధర రూ.66, RNR, తెలంగాణ సోనా కిలో గరిష్ట ధర రూ.74, HMT, JSR బియ్యం కిలో గరిష్ట ధర రూ.79గా నిర్ణయించినట్లు వివరించారు. ధరల నియంత్రణకు పౌరసరఫరాల శాఖ ప్రత్యేక తనిఖీలు చేపట్టనున్నట్లు తెలిపారు. వినియోగదారులు మోసపోకుండా ప్రభుత్వ చర్యలు చేపట్టిందని తెలిపారు. అధిక ధరలకు బియ్యం విక్రయిస్తే ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా ప్రజలకు తెలంగాణ చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సూచించారు.

హైదరాబాద్‌ను వణికిస్తున్న వాయు కాలుష్యం

ఒకప్పుడు ప్రశాంత వాతావరణానికి చిరునామాగా ఉన్న హైదరాబాద్ నగరం ఇప్పుడు వాయు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. దేశ రాజధాని ఢిల్లీని తలపించేలా గాలి నాణ్యత అత్యంత ప్రమాదకర స్థాయికి పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. నగరం మొత్తం మీద ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 410గా నమోదవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఈ స్థాయి కాలుష్యం ప్రజారోగ్యం పై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తాజా గణాంకాల ప్రకారం.. గాలిలోని అతి సూక్ష్మ ధూళి కణాలైన పీఎం 2.5 స్థాయిలు సురక్షిత పరిమితి అయిన 60 మైక్రోగ్రాములకు బదులుగా 278 మైక్రోగ్రాములు గా నమోదయ్యాయి. అదేవిధంగా పీఎం 10 పరిమితి 100 మైక్రోగ్రాములు కాగా, ప్రస్తుతం 326 మైక్రోగ్రాములుగా ఉంది. ఇది సాధారణం కంటే దాదాపు మూడు నుంచి నాలుగు రెట్లు అధికం. ఈ స్థాయిలో కాలుష్యం కొనసాగితే ప్రజల ఆరోగ్యంపై, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులపై తీవ్ర ప్రభావం పడుతుందని పర్యావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నగరంలోని అన్ని ప్రాంతాల్లో కాలుష్య తీవ్రత ఉన్నప్పటికీ, ముఖ్యంగా పశ్చిమ హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్ పరిధిలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. డిఫెన్స్ కాలనీలో AQI ఏకంగా 685గా రికార్డయింది.శేరిలింగంపల్లిలో 666,మణికొండలో 602, యాంబియన్స్ ఫోర్ట్‌లో 596, ఎన్‌బీటీ నగర్‌లో 582గా కాలుష్య సూచీ నమోదైంది. ఈ ప్రాంతాలు కాలుష్య హాట్‌స్పాట్‌లుగా మారుతుండటం స్థానికులను భయాందోళనలకు గురిచేస్తోంది. హైదరాబాద్‌లో గాలి నాణ్యత ఇంతలా క్షీణించడానికి ప్రధాన కారణాలు పెరిగిన వాహనాల రద్దీ, అదుపులేని నిర్మాణ కార్యకలాపాలు, రోడ్లపై పేరుకుపోయిన దుమ్ముధూళి, పారిశ్రామిక ఉద్గారాలేనని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో నిరంతరాయంగా సాగే నిర్మాణాలు, వాహనాల రాకపోకలు కాలుష్య తీవ్రతను మరింత పెంచుతున్నాయి. ఈ నేపథ్యం లో ప్రభుత్వం తక్షణమే కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టాలని పౌరులు, పర్యావరణవేత్తలు కోరుతున్నారు. రోడ్లను నీటితో శుభ్రపరచడం, నిర్మాణ ప్రాంతా ల్లో దుమ్ము లేవకుండా చర్యలు తీసుకోవడం, వాహన కాలుష్య తనిఖీలను కఠినతరం చేయడం వంటివి వెంటనే ప్రారంభించాలని సూచిస్తున్నారు. లేకపోతే హైదరాబాద్ కూడా ఢిల్లీ లాగా గ్యాస్ ఛాంబర్‌గా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిస్తేనే అభివృద్ధి సాధ్యం

కరీంనగర్ జిల్లాలో రూ.4 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పట్టణాభివృద్ధి (అర్బన్ డెవలప్‌మెంట్) పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈరోజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కలిస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. నగరంలో ప్రధాన సమస్యగా మారిన డంప్ యార్డ్ అంశాన్ని త్వరలోనే పరిష్కరిస్తామని, దీనిపై ఎవరూ అనవసర వివాదాలు చేయవద్దని సూచించారు. అభివృద్ధి పనులకు కొందరు కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. కాంట్రాక్టర్లను భయపెడితే పనులు కావని, కరీంనగర్ పేరును సర్వనాశనం చేయాలని చూసే నీచ రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టాలని హితవు పలికారు. చిల్లర వేషాలు వేస్తే ప్రజలు ఊరుకోరని, పనులను అడ్డుకుంటే తాము చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, కరీంనగర్ డంప్ యార్డ్ సమస్య ఇప్పటిది కాదని, దీని పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం సైతం హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. తమకు ఎన్నికల వరకే రాజకీయాలని, ఆ తర్వాత ప్రజా సంక్షేమమే ముఖ్యమని పేర్కొన్నారు. దీంతో పాటు సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత పట్నం నరేందర్‌రెడ్డి అరెస్టును ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. పార్టీ కార్యకర్త అంత్యక్రియలకు హాజరయ్యేందుకు వెళుతున్న నాయకుడిని పోలీసులు అక్రమంగా అదుపులోకి తీసుకోవడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. వికారాబాద్ జిల్లా పరిగి సమీపంలోని బహార్‌పేట్ చౌరస్తా వద్ద పోలీసులు పట్నం నరేందర్‌రెడ్డి వాహనాన్ని అడ్డుకుని ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఆయన కోస్గిలో మరణించిన ఓ బీఆర్ఎస్ కార్యకర్త అంత్యక్రియలకు వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ ప్రాంతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఉన్నందున, ముందస్తు జాగ్రత్త చర్యగానే నరేందర్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. ఈ అరెస్టుతో ఆగ్రహించిన బీఆర్ఎస్ కార్యకర్తలు పోలీసు వాహనాన్ని చుట్టుముట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ ఘటన పై కేటీఆర్ స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "పరామర్శించేందుకు వెళుతున్న నాయకుడిని అరెస్టు చేయాల్సిన అవసరం ఏముంది? బాధిత కుటుంబానికి అండగా నిలవడం కూడా ఇందిరమ్మ రాజ్యంలో నేరమైందా? నిర్బంధాలతో ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేయడమే కాంగ్రెస్ పార్టీ పాలనగా మార్చుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు బీఆర్ఎస్ ఏమాత్రం భయపడదు. ప్రజల, కార్యకర్తల పక్షాన పోరాటం కొనసాగుతుంది. పట్నం నరేందర్‌రెడ్డిని ఎలాంటి షరతులు లేకుండా విడుదల చేయాలి" అని డిమాండ్ చేశారు. మరోవైపు, పట్నం నరేందర్‌రెడ్డి అరెస్టును మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కూడా ఖండించారు. ప్రతిపక్ష నేతలను అకారణంగా నిర్బంధించడం ప్రజాస్వామ్య విరుద్ధమని పార్టీ నేతలు స్పష్టం చేశారు.

రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి 6 నెలల జైలు శిక్ష

కోర్టు ఆదేశాలను ఉల్లంఘించిన కేసులో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ఆరు నెలల సాధారణ జైలు శిక్ష విధించింది. రూ.2 వేల జరిమానా కూడా చెల్లించాలని ఆదేశించింది. జస్టిస్ కె.లక్ష్మణ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. అయితే అప్పీలు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ శిక్ష అమలును నాలుగు వారాల పాటు నిలిపివేసింది. రిజిస్ట్రేషన్ చట్టం-1908లోని సెక్షన్ 22-ఏ ప్రకారం నిషేధిత ఆస్తుల జాబితాలో ఉన్న కొన్ని ప్లాట్లను తొలగించాలంటూ బాధితులు గతంలో హైకోర్టును ఆశ్రయించారు. వారి వినతిని పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని 2025 ఆగస్టులో కలెక్టర్‌ను కోర్టు ఆదేశించింది. 60 రోజుల్లోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేసింది. అయితే గడువు ముగిసినా కలెక్టర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో బాధితులు 2025 అక్టోబరు 15న కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. ఆ తర్వాతే అధికారులు స్పందించారు. బాధితులకు నోటీసులు జారీ చేసి, 2026 ఫిబ్రవరి 26న వారి వినతిని తిరస్కరించారు. అనంతరం జులై 8న మరోసారి తిరస్కరణ ఉత్తర్వులు ఇచ్చారు. కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైన తర్వాతే అధికారులు స్పందించడం, కోర్టు ఆదేశించిన గడువులోగా నిర్ణయం తీసుకోకపోవడం పై ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఉద్దేశపూర్వకం గానే కలెక్టర్ కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారని నిర్ధారించింది. ఐఏఎస్ స్థాయి అధికారి న్యాయస్థానం ఆదేశాలను నిర్లక్ష్యం చేయడం సమర్థనీయం కాదని స్పష్టం చేస్తూ ఆరు నెలల జైలు శిక్ష విధించింది.

ఆర్థిక మాంద్యం, ఉద్యోగాల కోత, రియల్ ఎస్టేట్ సంక్షోభమే ప్రధాన కారణాలు

చైనాలో ఆర్థిక వ్యవస్థ మందగమనంలో పడటంతో సుమారు 10 కోట్ల మంది వినియోగదారులు తాము తీసుకున్న వ్యక్తిగత రుణాలను తిరిగి చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్లూమ్‌బర్గ్ బిజినెస్‌వీక్ నివేదిక ప్రకారం ఉద్యోగాలు కోల్పోవడం, రియల్ ఎస్టేట్ రంగం కుదేలవడం, కరోనా మహమ్మారి దీర్ఘకాలిక ప్రభావాల వల్ల చైనాలో కుటుంబాల ఆర్థిక పరిస్థితి బలహీనపడింది. గేవికల్ డ్రాగనోమిక్స్ అనే సంస్థ అంచనాల ప్రకారం ఈ సంఖ్య భారీ స్థాయిలో ఉంది. రాయునియన్ క్రెడిట్ ప్లాట్‌ఫామ్ డేటా ప్రకారం.. చెల్లించని వినియోగదారుల రుణాల మార్కెట్ చైనాలో భారీగా విస్తరించింది. 2021లో బ్యాంకులు సుమారు 18.6 బిలియన్ యువాన్ల మొండి బకాయిలను బదిలీ చేయగా, 2025 చివరి నాటికి ఈ మొత్తం 20 రెట్లు పెరిగి దాదాపు 454 బిలియన్ యువాన్లకు చేరింది. ఇవి ఎక్కువగా క్రెడిట్ కార్డ్ బకాయిలు, వ్యక్తిగత రుణాలు వంటి అసురక్షిత రుణాలే కావడం గమనార్హం. గృహ, వాహన రుణాలు ఇందులో భాగం కాదు. వుహాన్‌కు చెందిన 23 ఏళ్ల ర్యాన్ హు వంటి డెట్ కలెక్టర్లు రోజంతా రుణగ్రహీతలకు ఫోన్లు చేస్తూనే ఉన్నామని చెబుతున్నారు. వీరిలో కరోనా తర్వాత వ్యాపారాలు కోలుకోని రెస్టారెంట్ యజమానులు, రియల్ ఎస్టేట్ ఉద్యోగాలు కోల్పోయిన జంటలు, కనీసం ఇంటి అద్దె కూడా కట్టలేని యువ గ్రాడ్యుయేట్లు ఉన్నారని వారు వివరిస్తున్నారు. అధికారిక బ్యాంకింగ్ లెక్కల ప్రకారం చైనాలో గృహ రుణాల ఎగవేత రేటు 3 శాతం కంటే తక్కువగానే ఉంది.

జిల్లాల్లోనే పూర్తి వైద్య సేవలు అందించడమే లక్ష్యం

తెలంగాణలో సెకండరీ హెల్త్ కేర్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ముమ్మర చర్యలు చేపట్టింది. ప్రజలు చిన్న సమస్యలకు కూడా రాజధాని హైదరాబాద్‌కు రావాల్సిన అవసరం లేకుండా, జిల్లాల్లోనే కార్పొరేట్ స్థాయి పూర్తి వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ పునర్వ్యవస్థీకరణ పై మంత్రి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆసుపత్రుల్లో సేవల నాణ్యత, పనితీరును సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు ప్రతి జిల్లాలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డీసీహెచ్ ఎస్) కార్యాలయాలను ఏర్పాటు చేసే ప్రతిపాదన పై అధికారులతో చర్చించారు. రాష్ట్ర స్థాయి డైరెక్టరేట్ నుంచి జిల్లా స్థాయి వరకు స్పష్టమైన పాలనా బాధ్యతలు ఉండాలని మంత్రి పేర్కొన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు (సీహెచ్‌సీ), ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రుల అభివృద్ధిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని దామోదర రాజనర్సింహ ఆదేశించారు. రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మౌలిక వసతుల లోపాలు, సిబ్బంది కొరత వంటి సమస్యలను జిల్లా స్థాయిలోనే ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని సూచించారు. వైద్య సేవల విస్తరణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 1,616 మంది స్పెషలిస్ట్ వైద్యుల నియామకాలతో పాటు అవసరమైన నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్ల నియామక ప్రక్రియను ప్రభుత్వం చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు నాణ్యమైన చికిత్సను చేరువ చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన తెలిపారు.

2024లో తైవాన్ విందులో జెన్సన్, ఆలిస్ పరిచయం

ప్రపంచంలోనే అత్యంత ప్రభావవంతమైన టెక్నాలజీ సంస్థల్లో ఒకటైన ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్‌కు చైనాకు చెందిన వ్యాపారవేత్త ఆలిస్ హువాంగ్ ఎలా దగ్గరయ్యారు? విస్కీ విందుల నుంచి వ్యక్తిగత సాన్నిహిత్యం వరకు సాగిన ఈ పరిచయం వెనుక చైనా గూఢచర్య వ్యూహం ఉందా? ఇప్పుడు అమెరికా నిఘా వర్గాలను కలవరపెడుతున్న ప్రశ్నలివే. జెన్సన్‌తో సన్నిహిత సంబంధం ఏర్పరచుకుని ఆయన నుంచి కీలక సమాచారం సేకరించేందుకు, అంతర్జాతీయ ఏఐ రంగంలో ఆయన నిర్ణయాలను ప్రభావితం చేసేందుకు ఆలిస్‌ను చైనా నిఘా విభాగాలు ఉపయోగించు కున్నాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

విస్కీ విందుతో మొదలైన పరిచయం

వీరిద్దరి పరిచయం కనీసం 2024 జూన్ నుంచే ఉన్నట్లు సమాచారం. తైవాన్‌లో జరిగిన ఓ టెక్నాలజీ ప్రదర్శన అనంతరం నిర్వహించిన విందులో జెన్సన్ హువాంగ్, ఆలిస్ కలిసి కనిపించారు. నెట్‌థండర్ అనే టెక్నాలజీ సంస్థ లింక్డిన్‌లో పంచుకున్న ఫొటోల్లో జెన్సన్ తనదైన నల్లటి లెదర్ జాకెట్‌లో కనిపించగా.. పక్కనే ఆలిస్ ఉన్నారు. పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్న ఆ సమావేశంలో ఇద్దరూ విస్కీ తాగుతూ కనిపించినట్లు కథనాలు పేర్కొన్నాయి. 2025 మేలో కంప్యూటెక్స్ టెక్నాలజీ ప్రదర్శన సందర్భంగా వీరి సాన్నిహిత్యం మరోసారి బయటపడింది. తైపీలోని ఓ చైనీస్ రెస్టారెంట్‌లో జెన్సన్ హువాంగ్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆలిస్ కూడా హాజరయ్యారు. ఆమె జెన్సన్ పక్కనే కూర్చోవడం, ఆయన చెంపపై ముద్దు పెట్టడం, వీపుపై చేయి వేయడం వంటి దృశ్యాలు ఫొటోలు, ప్రత్యక్ష ప్రసార వీడియోల్లో కనిపించాయి. జెన్సన్ బయటకు వెళ్లి మీడియాతో మాట్లాడుతున్నప్పుడు ఆలిస్ కూడా ఆయన వెంట వెళ్లారు. అనంతరం ఇద్దరూ ఒకే కారులో అక్కడి నుంచి వెళ్లినట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో వీరి మధ్య వ్యక్తిగత సంబంధంపై అమెరికా నిఘా వర్గాలు దృష్టి సారించాయి.

ఆలిస్ ఎవరు? మెగాస్పీడ్‌తో సంబంధమేంటి?

ఆలిస్ హువాంగ్ అసలు పేరు హువాంగ్ లే. చైనాలో టెలివిజన్ జర్నలిస్టుగా పనిచేసిన ఆమె.. ఆ తర్వాత టెక్నాలజీ రంగంలోకి ప్రవేశించారు. హెచ్‌ఎస్‌బీసీ, చైనా ప్రభుత్వ ప్రసార సంస్థ సీసీటీవీ, హునాన్ టీవీల్లో పనిచేసినట్లు ఓ చైనా ఫండ్ డేటాబేస్‌లో వివరాలున్నాయి. అయితే ఈ వివరాలను స్వతంత్రంగా నిర్ధారించలేకపోయినట్లు ఏఎఫ్‌పీ పేర్కొంది.

తర్వాత సింగపూర్‌కు చెందిన మెగాస్పీడ్ ఇంటర్నేషనల్‌లో సీనియర్ ఎగ్జిక్యూటివ్‌గా బాధ్యతలు చేపట్టారు. ఏఐ మోడళ్ల శిక్షణ, నిర్వహణ కోసం అవసరమైన కంప్యూటింగ్ సామర్థ్యాన్ని అద్దెకు అందించే సంస్థ ఇది. ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో ఎన్విడియా కంప్యూటింగ్ క్లౌడ్ వ్యాపారానికి తాము కీలక భాగస్వాములమని మెగాస్పీడ్ తన వెబ్‌సైట్‌లో పేర్కొంది.

బిలియన్ డాలర్ల చిప్ లావాదేవీలు

మెగాస్పీడ్ వ్యాపార కార్యకలాపాలపైనా అమెరికా నిఘా సంస్థలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఎన్విడియా నుంచి కొనుగోలు చేసిన అత్యాధునిక చిప్‌లను అమెరికా ఎగుమతి ఆంక్షలను ఉల్లంఘిస్తూ చైనాకు తరలించడంలో ఈ సంస్థకు పాత్ర ఉందేమోనని 2024 నుంచే పరిశీలిస్తున్నట్లు న్యూయార్క్ టైమ్స్ కథనం వెల్లడించింది. రెండేళ్ల వ్యవధిలో మెగాస్పీడ్ 4.8 బిలియన్ డాలర్లకు పైగా విలువైన ఎన్విడియా చిప్‌లను కొనుగోలు చేసినట్లు ఆ కథనం పేర్కొంది. 2025లో సింగపూర్ అధికారులు కూడా ఈ సంస్థపై దర్యాప్తులో భాగంగా ఆలిస్‌ను ప్రశ్నించినట్లు సమాచారం.

అమెరికా నిఘా వర్గాల అనుమానం

ఈ పరిణామాలన్నింటినీ కలిపి చూస్తున్న అమెరికా నిఘా వర్గాలు.. ఆలిస్ ద్వారా జెన్సన్ హువాంగ్‌కు చేరువై, ఆయన నుంచి కీలక సమాచారాన్ని సేకరించేందుకు చైనా ప్రయత్నించి ఉండొచ్చని అనుమానిస్తున్నాయి. ప్రపంచ ఏఐ చిప్ మార్కెట్‌లో కీలక స్థానంలో ఉన్న ఎన్విడియా అధినేత నిర్ణయాలను ప్రభావితం చేయడం కూడా ఈ వ్యూహంలో భాగమై ఉండొచ్చని భావిస్తున్నాయి. వీరిద్దరి మధ్య సన్నిహిత సంబంధంపై అమెరికా అధికారులు రహస్య నివేదిక రూపొందించి, ఉన్నతస్థాయి అధికారులకు పంపినట్లు ఫైనాన్షియల్ టైమ్స్ వెల్లడించింది. అయితే, ఆలిస్ హువాంగ్ చైనా గూఢచర్య విభాగాల కోసం పనిచేశారన్న ఆరోపణలు ఇంకా నిర్ధారణ కాలేదు. చిప్‌ల అక్రమ బదిలీ ఆరోపణలను మెగాస్పీడ్ గతంలో ఖండించింది. తమ పరిశీలనలో ఎలాంటి తప్పిదాలు కనిపించలేదని ఎన్విడియా కూడా స్పష్టం చేసింది.

సంపాదకీయం

నెల్లూరును అతలాకుతలం చేసిన పెద గాలివాన



ఒక ప్రకృతి వైపరీత్యం. ఒక భయంకరమైన అనుభవం. వందేళ్ల క్రితం సాంకేతిక పరిజ్ఞానం అంతగా లేని రోజుల్లో రేడియో వార్తలే ఆధారం. వార్తల్లో తుఫాను అని చెపితే గుండెల్లో గుబులు. సరిగ్గా వందేళ్ల నాటి నెల్లూరు పెద గాలివాన చేదు జ్ఞాపకాలు ఇప్పటికీ కథలు కథలుగా చెబుతూనే ఉంటారు.నవంబరు ఒకటి, 1927న నెల్లూరును తుఫాను కాటేసిం. అక్టోబరు 30వ తేదీ బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడిం. ఇది తుఫానుగా మారి నవంబరు 1, 2 తేదీల్లో నెల్లూరు వద్ద తీరం దాటిం. 12గంటల పాటు నెల్లూరును వణికించిం. ఒకటో తేదీ మధ్యాహ్నం ఒంటిగంటకు మొదలైన తుఫాను రెండో తేదీ అర్ధరాత్రి ఒంటిగంట వరకు బలమైన ప్రభావం చూపిం. 25 మైళ్ల రేడియస్‌తో కోవూరు నుంచి గూడూరు డివిజన్ వరకు ప్రతాపాన్ని చూపిం. కడప జిల్లా వరకు ఈ ప్రభావం ఉన్నప్పటికీ నెల్లూరు జిల్లా మాత్రం పూర్తిగా అతలాకుతలమైంది.ఒకటో తేదీన జిల్లా యంత్రాంగం సైతం నిర్వేదంలో ఉండిపోయిం. ఏమి జరుగుతుందో కూడా చూడలేని భయానక స్థితి. అధికారులు సైతం బయటకు రాలేని ప్రచండ తుఫాను అ. ఆ విధ్వంసం రోజున నెల్లూరు పట్టణంలో వేల ఇళ్ల కిటికీలు, ద్వారబంధాలు గాకి ఊడి పడిపోయాయి. రెండో తేదీన అధికారులు బయటకు వచ్చి చూసేటప్పటికి నెల్లూరు స్వరూపమే మారిపోయిం. వందలా చెట్లు పడిపోయాయి. రోడ్లు, వీధులు కూలిన చెట్లతో నిండి ఉన్నాయి. పెంకుటిళ్లు పడిపోయాయి. ముత్తుకూరు, కోవూరు, గూడూరు తాలూకా ఆఫీసు, పబ్లిక్ భవనాలు నిట్టనిలువుగా కూలిపోయాయి. కలెక్టర్ ఇంటి భవనం, ప్రభుత్వ ఆస్పత్రి భవనాలు కూలిపోయాయి. కలెక్టర్ కార్యాలయ కాంపౌండులో మర్రిచెట్లు వేళ్లతో సహా నేలకూం. టౌను హాలు, జూబ్లీ హాస్పిటల్ బాగా దెబ్బతిన్నాయి. అప్పటికే పక్కాభవనాలు నిర్మించుకున్న చర్చిలు, ప్రైవేటు ఆస్పత్రులు, మిషన్ స్కూలు భవనాలు కూలిపోయాయి. మునిసిపాలిటీ వాటర్ వర్క్స్, ఆయిలుతో ఏర్పాటుచేసిన పట్టణంలోని వీధి దీపస్తంభాలు, వాషింగ్టన్ లైట్స్ కూడా దెబ్బతిని చాలాకాలం నెల్లూరును అంధకారంలో ఉంచా యి. పెద్ద పడుగుపాడు వద్ద గూడ్సురైలు పడిపోయిం.పెన్నా వరదల వల్ల ఉత్తర, దక్షిణాలకు సంబంధాలు తెగిపోయాయి. టెలిగ్రాఫ్ వ్యవస్థ ధ్వంసమైం. మామిడి, కొబ్బరి, తాటిచెట్లు లక్షల్లో పడిపోయాయి. దీంతో కొంతకాలం వరకు ఇంటిని కప్పుకొనేందుకు తాటి ఆకులు కూడా దొరకని పరిస్థితి. పశువులు, కోళ్లు, మేకలు కూడా వందలాగా చనిపో యి పల్లెలు దుర్గంధపు కేంద్రాలయ్యాయి. ఈ గావానకు 629 మంది చనిపోయినట్లు అధికారులు ధృవీకరించారు. ఇందులో 378మంది నెల్లూరు తాలూకాలో, నెల్లూరు పట్టణంలో 22మం, కోవూరు తాలూకాలో 113మం మృతిచెందారు. భవనాలు, పైకప్పులు, జింక్ షీట్లు కూలటం నెల్లూరులో ప్రమాదాలకు కారణం అయిం. మరికొంతమం గాకి కొట్టుకుపోతూ మృతిచెందారు. ఇంకొందరి అచూకీ లేదు. 50,324 పశువులు మృతి చెందినట్లు నిర్ధారించారు. కోవూరు, రావూరు, నెల్లూరు తాలూకాలలో ఈ ఘటనలు ఎక్కువగా నమోద య్యాయి. పశువులు, మనుషులు మృతిచెందటం, మృతదేహాలు కుళ్లిపోవటం, పారిశుధ్యానికి సిబ్బంది కూడా లేని భయానక పరిస్థితిలో కలరా వ్యాపించిం. నెల్లూరులో 1880 మంకి కలరా సోకి, 876మంది మృత్యువాత పడ్డారు. కోవూరు తాలూకాలో 700 మంకి కలరా సోకి అందులో 190మం మృతి చెందారు. గావాన తర్వాత కూడా పదిరోజుల పాటు వర్షాలు పడుతూనే ఉండటం జిల్లాకు శాపమైంది. నష్టాన్ని చూసేందుకు మద్రాసు ప్రెసిడెన్సీ నుంచి రెవెన్యూ అధికారి హెచ్.జి. స్టోక్స్ నెల్లూరొచ్చారు. మద్రాసు గవర్నరు లార్డ్ గోషన్ జిల్లాలో పర్యటించి 20వేల రూపాయలను తుఫాను బాధితుల సహాయార్థం అందజేశారు. కలరా బాధితులకు మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ముత్తుకూరు, సర్వేప్ల, కొడవలూరు, ఫిర్యాలలో రామకృష్ణ మిషన్ అమోఘమైన సేవలు అందించిం. బియ్యం, బట్టలు మాత్రమే కాక, ఇళ్లు కూడా ఈ సంస్థ నిర్మించిం. జాలర్లకు పడవలు చేయించిం. చిన్న ఉద్యోగులకు వంద రూపాయలు వడ్డీలేకుండా రుణం ఇచ్చిం. గాలివాన, కలరా వల్ల చాలామంది పిల్లలు అనాథలయ్యారు. ఆరు అనాథాశ్రమాలు కూడా వీరి కోసం ఏర్పాటు చేశారు. గాలివాన వచ్చిన ఐదురోజుల తర్వాత కూడా పెన్నాకు వరదలు వస్తున్నాయనే భయాందోళన పట్టణంలో నెలకొం.

నేడే ఉచిత నేత్ర వైద్య శిబిరశీ విజయవంతం చేయండి

-కౌన్సిలర్ కారింగుల ఉమ అంజన్ గౌడ్..

కోదాడ, నవంబర్ 9(తెహెల్కా న్యూస్)

పేద,మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే ఉద్దేశంతో కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతి రెడ్డి ప్రోత్సాహంతో,కోదాడ పట్టణం 30 వ వార్డు కౌన్సిలర్ కారింగుల ఉమ అంజన్ గౌడ్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహిం చనున్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం 10వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కోదాడలోని కట్టకొమ్ముగూడెం రోడ్డులో ఉన్న క్రాంతి స్కూల్ వద్ద నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసు కోవాలని కౌన్సిలర్ కారింగుల ఉమ అంజన్ గౌడ్ తెలిపారు. ఈ శిబిరంలో కంటి సమస్యలతో బాధప డుతున్న వారికి వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించి, కంటిలో శుక్లాలు,కంటి మీద కండ పెరుగుదల తదితర సమస్యలను గుర్తించనున్నారు.అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించడంతో పాటు,అనంతరం అవసరమైన వైద్య సేవలు కూడా అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.శిబిరానికి వచ్చే వారు ఆధార్ కార్డు,రేషన్ కార్డు జిరాక్స్ లను తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. మరిన్ని వివరాలకు చలిగంటి ప్రసాద్ (90326 69015), స్టాలిన్ (63015 90525) నంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.



చిన్నారుల చిరునవ్వుల్లోనే నిజమైన ఆనందం, వారి సేవలోనే జీవితానికి సార్థకత

పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ నవంబర్ 9

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలతో పాటు దీపావళి వేడుకల్లో పాల్గొన్న పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో కైతలపూర్ లోని చీర్స్ ఫౌండేషన్‌లోని చిన్నారుల మధ్య ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం కేక్ కట్ చేసి, శు భాకాంక్షలు తెలియజేస్తూ ఆనందోత్సాహాల మధ్య రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చి అనంతరం చిన్నారులతో కలిసి టపాసులు కాల్చి దీపావళి వేడుకల్లో సందడి చేశారు.ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ప్రజా పాలనకు ప్రతీకగా నిలుస్తున్నపేదల నాయకుడు రేవంత్ రెడ్డి అని అన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి ని దేవుడు చల్లగా చూడాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ప్రజా సంక్షేమం, తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా వారి నాయకత్వంలో రాష్ట్రం మరింత ప్రగతి పథంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుం టున్నా ము అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, బచ్చు మల్లి, కుమార్ యాదవ్, మణికంఠ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు

-లబ్ధిదారుల కుటుంబాల తో కలిసి పండుగ సంబరాల్లో పా ల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

-పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ వారి జీవి తాల్లో కొత్త వెలుగులు నింపుతు న్న ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి.

తెహెల్కా న్యూస్ భువనగిరి 9-11-2026

భువనగిరి పట్టణంలోని 22, 28, 15, 16వ వార్డుల్లో నిర్వహించిన 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్య క్రమంలో భువనగిరి నియో జకవర్గ శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుం బాల ఇళ్లకు వెళ్లివారితోకలిసి దీపావళిపండు గ సంబరాల నుజరుపుకున్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటికలను సాకారం చేయా లనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇంది రమ్మ ఇళ్ల పథకం ద్వారా ఎన్నో నిరుపేద కుటుంబాల జీవి తాల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నా యి. ఏళ్ల తరబడి సొంత ఇల్లు లేక అద్దె ఇళ్లలో,గుడిసెల్లో నివ సిస్తూ ఇబ్బందులు ఎదుర్కొన్న కుటుంబాలకు సొంత ఇంటి భరో సా కల్పించడం ఈ పథకం ప్రధా న ఉద్దేశమని ఒక కుటుంబానికి ఇల్లుఅనేది కేవలం నాలుగు గోడలు మాత్రమే కాదు ఆ కుటుంబ ఆత్మ గౌరవానికి, భద్రతకు, భవిష్యత్తుకుపునాది అని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నా యకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూరాష్ట్రవ్యాప్తంగా ఇళ్ల నిర్మాణాలను చేపడుతోంది. ఇప్పటికే 2.25 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తయిన నేప థ్యంలో రాష్ట్రవ్యాప్తంగా'మా ఇం దిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్ర మాన్నినిర్వహించాలనిప్రభుత్వం నిర్ణయించిం చగా భువనగిరి పట్ట ణంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదా రుల కుటుంబాల మధ్యకు వెళ్లి న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వారి సంతోషంలో భాగస్వాము లయ్యారు. కుటుంబ సభ్యులతో ఆప్యాయం గా మాట్లాడి, దీపావళి శుభాకాం క్షలు తెలియజేశారు. సొంతింటి కల నెరవేరిన ఆనందంలో ఉన్న లబ్ధిదారు లతో కలిసి పండుగను జరుపుకోవడం ఈ కార్యక్ర మాని కి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పేదవాడి సొం తింటి కల నెరవేరి నప్పుడే ఆకుటుంబంలో నిజమై న దీపావళి వెలుగులు విరజి మ్ముతాయి.ప్రతి నిరుపేద కుటుం బానికిసొంత ఇల్లు కల్పించి,వారి జీవితాల్లో భరోసా,భద్రత,ఆత్మ గౌరవాన్ని నింపాలనే ప్రభుత్వ సంకల్పానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రతీకగా నిలుస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవి కుమార్,జిల్లా గ్రంధా లయం చైర్మ న్ అవేస్ చిస్తి,మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంక టేశ్వర్లు,మున్సిపల్ కమి నర్ చంద్రశేఖర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్,సీని యర్ కాంగ్రెస్ నాయకులు,స్థాని క కౌన్సిలర్లు జాలిగం విగ్నేష్, సు దగాని సరిత,నజియా రెహ్మాన్, మాజీ కో అప్షన్ సభ్యులు ఎస తాజుద్దీన్,కో అప్షన్ సభ్యులు బడుగు శంకర్,ఇతర నాయకు లు అధికారులు పాల్గొన్నారు.



చెరువు నాలా కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

-యాదగి రిగుట్ట,తోపుగాని చెరువు నాలా ను పరిరక్షించాలి

-సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి

తెహెల్కా న్యూస్ భువనగిరి 9-11-2026

యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని న్యూ గుండ్లపల్లిలో ఉన్న తోపుగాని చెరువు నాలా ను ఆక్రమిస్తున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ అధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అను రాగ్ జయంతి కి ప్రజావాణిలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ. ప్రజా అవసరాల కోసం ఉన్న చెరు వులు, నాలాలు ప్రభుత్వ భూములు రియల్ ఎస్టే ట్ వ్యాపారం కోసం ఆక్రమణల కు గురికావడం ఆందోళనకరమ ని అన్నారు. తోపుగాని చెరువు నాలా ఆక్రమణలకు గురైతే వర్ష పు నీటి ప్రవాహానికి తీవ్ర ఆటంకం ఏర్పడి భవిష్యత్తులో రైతులు ప్రజలు ఇబ్బం దులు ఎదుర్కోవా ల్సి వస్తుందనీ,ఈ నాలా కాలువ కబ్జాకు గురైతే నాలాకు దగ్గరలో నే ఉన్న గుండ్లపల్లి గ్రామానికి చెందిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు అంగన్వాడీ కేంద్రాలు ముంపుకు గురయ్యే అవకాశం ఉందన్నారు.చెరువులు,నాలాలు ప్రకృతి సం పద అని,వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఇరిగేషన్ అధికారులను వెంటనే విచారణ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, ఎండీ ఇమ్రాన్, ఏఐవైఎఫ్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ పెర బోయిన మహేందర్,సిపిఐమండ ల కార్యదర్శి కల్లే పల్లి మహేందర్, రైతు సంగం జిల్లా ఉపాధ్యక్షులు పెరబోయిన బంగారు,గోపగని రాజు,ముఖ్యర్ల పెంట య్య,కంబాల వెంకటేష్,అనంతుల నరసిం హ,శెట్టి నరసింహ,ఆరే శివ, జగన్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ కార్యాలయంలో జాతీయ ఐక్యతా దినోత్సవం

తెహెల్కా న్యూస్ భువనగిరి 9-11-2026

గుజరాత్ రాష్ట్రంలో ఏక్తా నగర్ లో నిర్వహించిన జాతీయ ఐక్య తా దినోత్సవ కార్యక్రమానికి యాదా ద్రి-భువనగిరి జిల్లానుంచి ఎంపికై వెళ్లిన 16 మంది బృందం నోడల్ ఆఫీసర్ గా వ్యవహరించి న జిల్లా యువజన మరియు క్రీడ ల అధికారి కె. ధనంజన ేయులు, విజయవంతంగా తిరిగి వచ్చిన సందర్భంగా జిల్లా కలెక్టర్ అను రాగ్ జయంతిని కలెక్టర్ కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలిసి బృందంతో సహ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియ జేయడం జరిగింది. ఈ సందర్భంగా యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మా ట్లాడుతూ..గుజరాత్ వంటి జాతీ య వేదికపై మన జిల్లా నుండి ప్రజాప్రతి నిధులు,యువత ప్రాతి నిధ్యం వహించడం గర్వ కారణం. మీరు అక్కడ నేర్చుకున్న అను భవాలను, జాతీయ ఐక్యతా స్ఫూర్తిని మన జిల్లాలోని ఇతర యువతకు పంచాలి.సర్దార్ వల్ల భాయ్ పటేల్ ఆశ యాలను ప్రతి గ్రామానికి తీసుకెళ్లాలి అని, భవి ష్యత్తులో ఇలాంటి అవకాశాలు మరింత మందికి కల్పిస్తా మని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న అందరికీ అభినంద నలు తెలిపారు.అదే విధంగా జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి కె. ధనంజనే యులు మాట్లాడుతూ,ఈ అరు దైన అవకాశాన్ని కల్పించిన జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ అనురాగ్ జ యంతికి మరియు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ పర్యటన విజయవంతంగా పూర్తి అయిందని,అదేవిదంగా గు జరాత్ లో జరిగిన వివిధ రంగా లకు సంబంధించిన కార్యక్రమా లు,ఏక్తా నగర్ సందర్శన ఎంతో స్ఫూర్తిదాయకంగా సాగాయని, జాతీయ సమైక్యతను చాటేలా ఉన్నాయని యదాద్రి భువనగిరి జిల్లా బృందం సభ్యులు కూడా తమ సమన్వయం,సహకారాన్ని అందిస్తూ ఈకార్యక్రమం విజయ వంతం చేశారని తెలిపారు. ఈ బృందంలో 1.తాజ్ పూర్ స ర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ 2.తుర్కపల్లి సర్పంచ్ కోమటిరెడ్డి సంతోష,3. తుర్కపల్లి సర్పంచ్ భూక్యా సంతోష్ కుమార్,4.నా



రాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి,5. సరగడ. కరుణ్, 6.పులేపాక అంబేత్కర్,7.వడ్ల కొండ వేణు,8. ణతీ. చావా. రాజ్ కుమార్,9. కొర్ణ నరేష్, 10.భువ నగిరి సాయినాథ్,11. వట్టేపల్లి. నరేష్,12. అర్రా. విజయ్,13. జోక్ర రామ్ చరణ్ తేజ్,14. చిట్యాల. శివకుమార్,15. చేగు రి రామనవాసు, 16.యాగమా మిడి. వెంకట నరసింహ, (16) మంది మెడికల్, ఎన్ఎస్ఎస్, నెహ్రూ యువ కేంద్ర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

13 సంవత్సరాలుగా అన్నదానం, గొప్ప పుణ్యకార్యం

-డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి.....

-హుజూర్నగర్ రోడ్డులో అయ్యప్ప స్వాములకు నిరంతర అన్నదానం ప్రారంభం

-నేటి నుండి సన్నిధానంలో నిరంతరాయంగా అన్నదానం

కోదాడ, నవంబర్ 9(తెహెల్కా న్యూస్)

నియమ నిష్ఠలతో దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములు, ఇతర భక్తులకు గత 13 సంవత్సరాలుగా నిరంత రాయంగా అన్నదానం చేయడం ఎంతో గొప్ప పుణ్య కార్యమని కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి కొనియా డారు. సోమవారం కోదాడ పట్టణంలోని హుజూ ర్నగర్ రోడ్డులో ఉన్న గాలి రమేష్ నాయుడు బ్రదర్స్ స్థలంలో ఏర్పాటు చేసిన 13వ సంవత్సరం అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీనివాస్





రెడ్డి మాట్లాడుతూ స్వార్థం లేని సేవ భావంతో స్వాములకు ఆకలి తీర్చడం దైవ సేవతో సమాన మన్నారు.సమాజంలో దైవచింతన, భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు స్వాములకు ఆకలి తీర్చే అన్నదాన సేవలు ప్రశంసనీయమన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర పుల్లారెడ్డి – సుధారాణి, వారి కుమారుడు ప్రమోద్ రెడ్డిల ఆర్థిక సహకారంతో ప్రారంభమైన ఈ అన్నదానంలో మొదటి రోజు దాదాపు 1000 మంది స్వాములు పాల్గొని అన్నప్ర సాదాన్ని స్వీకరించారు. నేటి నుండి 60 రోజుల పాటు నిరంతరాయంగా జరిగే ఈ అన్నదానాన్ని మాలలు ధరించిన స్వాములందరూ సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయు డు, సీతారాం సింగ్, గంగిరెడ్డి రాకేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గురుస్వాములు, స్థానిక ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

నవకాంతుల ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి సంబరాలు

-మా ఇందిర మ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమం

-లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ అను రాగ్ జయంతి శుభాకాంక్షలు.

తెహెల్కా న్యూస్ భువనగిరి 9-11-2026



దీపావళి పండగను పురస్కరిం చుకుని జిల్లా వ్యాప్తంగా నూత నంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల లో గృహప్రవేశం చేసిన లబ్ధిదా రుల కుటుంబాలకు,జిల్లా ప్రజ లందరికీ జిల్లా కలెక్టర్ హృదయ పూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సం బరాలలో భాగంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదివారం భువనగిరి మున్సి పాలిటీ పరిధి లోని మాస్ కుంట 2వ వార్డు లో ఇందిరమ్మ ఇంటిలబ్ధిదారు గుర్రం అనూష,ముత్యాలు దంపతుల కు చెందిన ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. గుర్రం అనూష దంపతులకు దీపావళి పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ...జిల్లా వ్యాప్తంగా ఇందిర మ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకు ని గృహప్రవేశం చేయడం ఎంతో సంతోషదాయకమని పేర్కొన్నా రు.దీపావళి పండగ సందర్భంగా మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి పేరిట ఈ లబ్ధిదారుల ఇళ్లలో కొత్త వెలుగులు నిండబోతున్నా యని ఆనం దం వ్యక్తం చేశారు. పేదప్రజల సొంతింటి కలను నిజం చేస్తూ,వారి జీవితాల్లోవెలుగులు నింపడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసాన్ని అందిం చేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోం దని వివరించారు. నూతన గృహాల్లో అడుగుపెట్టిన లబ్ధిదారుల కుటుంబాల జీవితా ల్లో ఈ దీపావళి కాంతులు సుఖ సంతోషాలు,ఆయురారోగ్యాలు, ఐశ్వ ర్యాన్ని నింపాలని జిల్లా కలె క్టర్ అనురాగ్ జయంతి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ అలివేలు,సంబంధిత అధికారు లు పాల్గొన్నారు.

కీసర పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ - ఏసీబీ సమాచారం

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్ తెహెల్కా న్యూస్



09-11-2026న, మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోని కీసర పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్, శ్రీ కొండరెడ్డి శ్రీనివాస్ (నిందిత అధికారి – AO), లంచం తీసుకుంటుండగా ఏసీబీ సిటీ రేంజ్-2 అధికారులకు పట్టుబడ్డారు. కీసర పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నంబర్లు 180/2026, 738/2026 కేసులలో, ఫిర్యాదుదారుడే నిందితుడిగా ఉన్నాడు. ఈ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, వెంటనే ఛార్జ్ షీట్లు దాఖలు చేసేందుకు గాను, సదరు సబ్-ఇన్స్పెక్టర్ ఫిర్యాదుదారుని వద్ద రూ. 2,00,000/- లంచం డిమాండ్ చేసి స్వీకరించారు.నిందిత అధికారి వద్ద నుండి లంచం తీసుకున్న రూ. 2,00,000/- నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తద్వారా, సదరు అధికారి తన హోదాను దుర్వినియోగం చేసి, అక్రమ లబ్ధి పొందేందుకు తన విధులను అసమంజసంగా మరియు నిజాయితీ లేకుండా నిర్వహించారు. దీనితో, నిందిత అధికారిని అరెస్టు చేసి, నాంపల్లిలోని 'SPE & ACB కేసుల ప్రత్యేక న్యాయస్థానం' (1st Addl. Spl. Judge) ముందు హాజరుపరచగా, ఆయనను జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ప్రస్తుతం ఈ కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుని వివరాలను గోప్యంగా ఉంచడమైనది.

టోల్ ఫ్రీ నంబర్: 1064

ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసినట్లయితే, ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ '1064'కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. చట్టపర మైన చర్యలు తీసుకోవడానికి ఇది ఉపయోగ పడుతుంది. అలాగే, వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ (Telangana ACB), మరియు ఎక్స్/ట్విట్టర్ (@Telangana ACB) వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా తెలంగాణ ఏసీబీని సంప్రదించవచ్చు. అన్ని ప్రభుత్వ కార్యాల యాల్లో మరియు ప్రధాన బహిరంగ ప్రదేశాల్లో ఏసీబీకి సంబంధించిన క్యూఆర్ కోడ్ (QR Code) అందుబాటులో ఉంటుంది. ఫిర్యాదుదారుని పేరు, వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి.

ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



తెహెల్కా న్యూస్ భువనగిరి 9-11-2026

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు అనుమల రేవంత్ రెడ్డి జన్మదిన కార్యక్రమం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలోజన్మది న వేడుకలు గణంగా జరిగాయి. ఈ యొక్క కార్యక్రమంలో బిన్ తీమపూర్ సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి,సమి భాయ్,పోత్నాక్ ప్రమో ద్ కూమర్, 8వ వార్డు కౌన్సిలర్ తాహేరా బబ్లు,మండల నాయకులు, పట్టణ నాయకులు వివిద చైర్మన్ లు.మున్సిపల్ కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల ను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



తెహెల్కా న్యూస్ భువనగిరి 9-11-2026

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్,రెవె న్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 49 అర్జీలను స్వీ కరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధి కారులు పెండింగ్ లేకుండా ఎప్ప టికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీ లించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 27, సర్వే ల్యాండ్స్ 4, పంచాయతీ రాజ్ 3,ఇరిగేషన్ 3,మున్సిపాలి టీ 3,మండల పరిషత్ 2,గ్రామీ ణాభివృద్ధి,సంక్షేమ,ఉపాధి కల్ప న,మైన్స్,విద్య,ట్రాన్స్పోర్ట్, పంచాయతీ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియ జేశారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తు లు క్షేత్రస్థాయిలో పరిశీలించి పెండింగ్ లేకుండా ఎప్పటికపుడు డిస్పోస్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ,జెడ్పీ సీఈఓ శోభా రాణి,జిల్లా గ్రామీణఅభివృ ద్ధిశాఖఅధికారి నాగిరెడ్డి,హౌసిం గ్ పీడీ అలివేలు,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

స్వాతి నక్షత్రం సందర్భంగా యా దాద్రి శ్రీ లక్ష్మీనర సింహస్వామి గిరి ప్రదక్షిణలో పాల్గొన్నఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



తెహెల్కా న్యూస్ భువనగిరి 9-11-2026

యాదాద్రి భువనగిరి జిల్లా యా దగిరిగుట్ట శ్రీలక్ష్మీ నర సింహస్వా మి వారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా నిర్వహించి న గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరుఎమ్మెల్యే బీర్లఅయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి గిరి ప్రదక్షిణ చేసి స్వామివారి కృ పకుపాత్రులయ్యారు. అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహస్వా మి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకి వేద ఆశీర్వ చనం అందించగా,ఆల యఅధికారులు స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.

రాగిరి వారి ఇంట్లో దీపావళి సంబరాలు

-నువ్వుల బండ లో పండుగ సందడి.. కుటుంబ సభ్యులతో ఆనందోత్సాలతో వేడుకలు

ఎల్.బి.నగర్,నవంబర్ 09,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్..



ఎల్.బి.నగర్ నియోజకవర్గం నాగోల్ డివిజన్ నువ్వుల బండ పత్రికా విలేఖరి, నువ్వుల బండ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాగిరి మురళీమోహన్ గౌడ్ వారి నివాసంలో దీపావళి పండుగ వేడుకలు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ దీపాలు పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ. చీకటి తొలగించి వెలుగు నింపే దీపావళి పండుగ ప్రతి జీవితాల్లో సుఖసంతోషాలు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు, నింపాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

కొత్తపేట గ్రామంలో సదర్ ఉత్సవాలు

-కుటుంబ సమేతంగా పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.

ఎల్.బి.నగర్,నవంబర్ 09,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్..

కొత్తపేట గ్రామంలో జరిగిన సదర్ ఉత్సవాల్లో కుటుంబ సభ్యులతో పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, సదర్ పండుగ సందర్భంగా వారు మాట్లాడుతూ. సదర్ పండుగ అనేది దీపావళి పండుగ ముగిసిన రెండో రోజున తెలంగాణలో, ముఖ్యంగా హైదరాబాద్‌లో యాదవ కమ్యూనిటీ అత్యంత వైభవంగా జరుపుకునే విశిష్టమైన సాంస్కృతిక పండుగ. దీనిని "దున్నపోతుల పండుగ" అని కూడా పిలుస్తారు. సదర్ ఉత్సవాలకు ముఖ్య విశేషాలు. పశు సంపదకు గౌరవం శ్రీకృష్ణుడు గోవర్ధన గిరిని ఎత్తి గోపాలురను, పశుసంపదను కాపాడిన సందర్భాన్ని పురస్కరించుకుని ఈ పండుగను జరుపుకుంటారు. ఇది పంటలు, ఐక్యత మరియు పశుసంపదకు నిదర్శనంగా నిలుస్తుంది. రాష్ట్ర పండుగ గుర్తింపు: తెలంగాణ ప్రభుత్వం సదర్ ఉత్స వాలను రాష్ట్ర పండుగగా అధికారికంగా గుర్తించింది. ఉత్సవాల్లో యాదవ యువకులు సాంప్రదాయ దుస్తులు ధరించి, లయబద్ధమైన తీన్మార్ డప్పు చప్పుళ్లకు అనుగుణంగా దున్నపోతులతో కలిసి నృత్యాలు మరియు సాహసోపేతమైన విన్యాసాలు చేస్తారని తెలిపారు.




బంగారం ధరలు


manepally Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES

24 kt	₹	1,44,600	10gms
22 kt	₹	1,32,550	10gms
SILVER	₹	1,93,900	1kg

Contact: 6309 111299 | 99120 10888

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

ఎల్.బి.నగర్,నవంబర్ 09,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్..

గడ్డి అన్నారం మాజీ కౌన్సిలర్ ప్రేమ్నాగౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని గడ్డి అన్నారం డివిజన్లోని ప్రభుత్వ మహిళా అందుల హాస్టల్లో పళ్ళు పంచడం జరిగింది. నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని ఆయనకు భగవంతుని ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండాలని మన స్ఫూర్తిగా కోరారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డి జగన్ యాదవ్, బబ్బురి ఆనంద్ కుమార్ గౌడ్, ఒక్క లంక శ్రీనివాస్ వన్నాడి శ్రీనివాస్,బాలా గౌడ్, ద్వారక మహి డ్రెస్సెస్ రాజేష్ యాదవ్,వేణు మాధవరెడ్డి, ధర్మరాజు,గండి ప్రణవ్, అనిల్ గౌడ్, సామసురేందర్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, విక్కీ సురేందర్ కందికంటి పండరినాథ్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.



మధుయాష్కి గౌడ్ కి తమ కూతురు వివాహ ఆహ్వాన పత్రాన్ని అందజేసిన వైఎస్ షర్మిల

ఎల్.బి.నగర్,నవంబర్ 09,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్..

తమ కూతురు వివాహానికి హాజరు కావాలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ని ఆహ్వానించారు. షర్మిల ఈ రోజు బంజారాహిల్స్ లోని మధుయాష్కి గౌడ్ నివాసానికి వచ్చి.. వివాహ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఏపీ అధ్యక్షురాలిగా నియమితులైన తర్వాత మొదటి సారిగా తమ ఇంటికి షర్మిల వచ్చిన నేపథ్యంలో మధుయష్కి ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి తో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. వైయస్ఆర్ టీపీ ని స్థాపించి, అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ అరాచక పాలనకు వ్యతిరేకంగా 3500 కిలో మీటర్ల పాదయాత్ర నిర్వహించి.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడటంలో షర్మిల పాత్రను ఈ సందర్భంగా అభినందించారు. గాంధీ కుటుంబంతో రాజశేఖర్ రెడ్డి కి ఉన్న అనుబంధంతో షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరి ఏపీ లో పార్టీని బలోపేతం కోసం చేస్తున్న కృషిని అభినందించారు. ఈ సందర్భంగా ఏపీలో కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై వారిద్దరు చర్చించారు.



బ్రహ్మంగారి విగ్రహాన్ని ధ్వంసం చెయడం హెయమైన చర్య

-నిందితులను కఠినంగా శిక్షించాలి.

-విగ్రహాన్ని పునఃప్రతిష్టాపన చెయ్యాలి.

-తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సలహాదారుడు : దరువు అంజన్న

తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ నవంబర్ 9

సంగారెడ్డి జిల్లా నర్సాపూర్ మండలం చింతకుంట గేట్ దగ్గర ఉన్న బ్రహ్మంగారి గుడిలో గల విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడం హెయమైన బ్రహ్మంగారి విగ్రహాన్ని ధ్వంసం చెయడం హెయమైన చర్య మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం చింతకుంట గేట్ దగ్గర ఉన్న బ్రహ్మంగారి గుడిలో గల విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడం హెయమైన చర్య అని భాషా సాంస్కృతిక శాఖ సలహాదారుడు దరువు అంజన్న అన్నారు, కుత్బుల్లాపూర్ లో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మం గారు కేవలం ఒక విశ్వకర్మలకే పరిమితం కాదని సమాజంలో ఉన్నటువంటి అన్ని వర్గాలకు ఆయన అనుసరణీయుడని, సమాజానికి జ్ఞానబోధ చేసి మహోన్నతమైనటువంటి కాలజ్ఞానాన్ని అందించిన జ్ఞాని అని, అంతటి మహానుభావుని విగ్రహాన్ని ధ్వంసం చేయడం క్షమించరా నేరం అని అన్నారు, వెంటనే ప్రభుత్వం చొరవ చూపి ఒక ఎకరం భూమిని కేటాయించి, నూతన ఆలయాన్ని నిర్మించి, విగ్రహాన్ని పునర్ ప్రతిష్టించేల చర్యలు చేపట్టాలని దానికి తనవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. చర్య అని భాషా సాంస్కృతిక శాఖ సలహా దారుడు దరువు అంజన్న అన్నారు, కుత్బుల్లాపూర్ లో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మం గారు కేవలం ఒక విశ్వకర్మలకే పరిమితం కాదని సమాజంలో ఉన్నటువంటి అన్ని వర్గాలకు ఆయన అనుసరణీయుడని, సమాజానికి జ్ఞానబోధ చేసి మహోన్నతమైనటువంటి కాలజ్ఞానాన్ని అందించిన జ్ఞాని అని, అంతటి మహానుభావుని విగ్రహాన్ని ధ్వంసం చేయడం క్షమించరా నేరం అని అన్నారు, వెంటనే ప్రభుత్వం చొరవ చూపి ఒక ఎకరం భూమిని కేటాయించి, నూతన ఆలయాన్ని నిర్మించి, విగ్రహాన్ని పునర్ ప్రతిష్టించేల చర్యలు చేపట్టాలని దానికి తనవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.



జనగామ జిల్లాలో చైన్ స్నాచింగ్ యత్నం భగ్నం ఇద్దరు నిందితుల అరెస్ట్

(జనగామ నవంబర్ 9తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)

జనగామ జిల్లా లింగాల ఘనపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నెల్లుట్ల గ్రామ శివారులో పత్తి చేనులో పనిచేస్తున్న మహిళపై చైన్ స్నాచింగ్‌కు యత్నించిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించి ఎస్సై కిషోర్ వివరాలు వెల్లడించారు.హైదరాబాద్‌లోని చైతన్యపురి ప్రాంతానికి చెందిన ఇద్దరు నిందితులు సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాలకు ప్లాన్ చేశారు. ఇందులో భాగంగా గత నెల అక్టోబర్ 28న పల్సర్ RS200 మోటార్ సైకిల్‌పై జనగామకు చేరుకుని, నెల్లుట్ల గ్రామ పరిసరాల్లో ఒంటరిగా ఉన్న మహిళలను లక్ష్యంగా చేసుకుని తిరిగారు. ఆ సమయంలో మధ్యాహ్నం పత్తి చేనులో పనిచేస్తున్న ఓ మహిళను గమనించి ఆమె మెడలోని బంగారు పుస్తెలతాడును లాక్కునేందుకు యత్నించారు.అయితే, ఆ మహిళ వెంటనే తేరుకుని ధైర్యంగా ప్రతిఘటించి గట్టిగా కేకలు వేయడంతో నిందితులు భయపడి అక్కడి నుంచి పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు.. సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్ సాయంతో నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకునే వారిపై కఠిన చర్యలుంటాయని పోలీసులు హెచ్చరించారు.



విదేశం నుంచి స్వదేశానికి కుమార్తె ఆత్మీయతల నడుమ దీపావళి సంబరాలు

-గోపిరెడ్డి నగర్‌లో పండుగ సందడి.. కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహంగా వేడుకలు..



కోదాడ ,నవంబర్ 9(తెహెల్కా న్యూస్)

కోదాడ పట్టణంలోని గోపిరెడ్డి నగర్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావెళ్ల కృష్ణారావు నివాసంలో ఆదివారం దీపావళి పండుగ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా ఆయన కుమార్తె లండన్ నుంచి స్వదేశానికి రావడంతో కుటుంబంలో పండుగ ఆనందం రెట్టింపైంది. చాలాకాలం తర్వాత కుమార్తెతో కలిసి దీపావళి జరుపుకునే అవకాశం రావడంతో రావెళ్ల కృష్ణారావు కుటుంబ సభ్యులతో కలిసి ఎంతో సంతోషంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులందరూ ఒకచోట చేరి దీపాలు వెలిగించి, టపాసులు కాల్చి, పరస్పరం దీపావళి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కుటుంబ బంధాలు, ఆప్యాయతలు, అనుబంధాలకు ప్రతీకగా నిలిచే పండుగను విదేశాల నుంచి వచ్చిన కుమార్తెతో కలిసి జరుపుకోవడం ఈ ఏడాది తమ కుటుంబానికి మరపురాని అనుభూతిని మిగిల్చిందని వారి ఆనందం వెల్లివిరిసింది. రాజకీయ, సామాజిక కార్యక్రమాలతో నిత్యం బిజీగా ఉండే రావెళ్ల కృష్ణారావు పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులతో విలువైన సమయాన్ని గడపడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరాలు

-23వ వార్డులోపండు గ సందడి

-కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్



తెహెల్కా న్యూస్భువనగిరి 9-11-2026

భువనగిరి పురపాలక సంఘం లోని 23వ వార్డులో 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరాలు' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ బర్రెపూజిత జహంగీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ముఖ్య అతిథులు గా విచ్చేసి ఇంది రమ్మ ఇంటి యజమాని, కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి సంబరాలు జరుపు కున్నారు. ప్రజలతో మమేకమై పండుగల ను జరుపుకోవడం, వారిసం తోషా ల్లో భాగస్వాములు కావడం ల క్ష్యంగా నిర్వహించిన ఈ కార్య క్రమంతో 23వ వార్డులో పండుగ సందడి నెలకొంది. ఇందిరమ్మ ఇంటిఆవరణలో కుటుంబసభ్యు లు నాయిని మాధవి నాగరాజు, నాగారం అనిత రమేష్,వార్డు ప్రజలు ఆనందోత్సాహాలతోవేడు కల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి సయ్యద్ జావీద్,ఆర్.పిమంజుల స్థానిక నాయకులు, ఇంది రమ్మ ఇంటి యజమాని,కుటుంబ స భ్యులు,వార్డు ప్రజలు బండారు రవివర్ధన్,మాటూరి బిక్షపతి గౌడ్,కరకాల పోచయ్య, పోకల నాగరాజు, ఉడత దుర్గ గౌడ్,గా యపాక వెంకటేశం,బర్రె క్రాంతి, బిట్టు తదితరులు పాల్గొన్నారు.

గోదావరి ఫేజ్ 2,3 పనుల్లో వేగం పెంచాలి: ఎండీ అశోక్ రెడ్డి



హైదరాబాద్ తెహెల్కా న్యూస్:

గోదావరి తాగునీటి ఫేజ్-2,3 పనులను వేగవంతం చేయాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. సోమవారం ఘన్‌పూర్‌లో 80 ML MBR, 1,170 MLD WTP పనులను పరిశీలించారు.కాంక్రీట్ పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడొద్దని, అదనపు యంత్రాలు, కార్మికులతో పైప్‌లైన్, టన్నెల్ పనులు సమాంతరంగా చేపట్టాలని సూచించారు. ప్రతి 15 రోజులకు పురోగతి సమీక్షించాలని, అక్టోబర్ 2027 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. రూ.7,360 కోట్లతో మల్లన్నసాగర్ నుంచి 20 ఎంజీల జలాలను తరలించనున్నారు. 17.5 ఎంజీ హైదరాబాద్ తాగునీటికి, 2.5 TMC ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్, మూసీ పునరుజ్జీవనానికి వినియోగిస్తారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. మహేష్ కుమార్, జీఎం, డీజీఎంలు తదితరులు పాల్గొన్నారు.

మదీనాగూడలో వైభవంగా వాసవి గోల్డ్ అండ్ డైమండ్ షోరూం ప్రారంభం

-ప్రారంభించిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



మదీనాగూడ తెహెల్కా న్యూస్:

మదీనాగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన వాసవి గోల్డ్ అండ్ డైమండ్ జ్యువెలరీ షోరూం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ షోరూంను ప్రారంభించారు.షోరూం యజమాని రాజు, ఆయన కుమారులు ధీరజ్, సూరజ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వినియోగదారుల కోసం ప్రత్యేక ఆఫర్లు, ఆకర్షణీయమైన స్కీములు అందుబాటులో ఉంచినట్లు నిర్వా హకులు తెలిపారు. బంగారు, వజ్రాభరణాల విభిన్న డిజైన్లతో నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గణేష్ బండారి, సిల్వర్ కార్పొరేషన్ చైర్మన్ సుబ్బారావు, వివిధ జ్యువెలరీ వ్యాపారవేత్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, వ్యాపార ప్రముఖులు, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. పండుగ వాతావరణంలో ప్రారంభోత్సవం సందడిగా జరిగింది.

జేకే ఫెన్నర్ కార్మిక సంఘం ఎన్నికల్లో సీఐటీయూకు మద్దతుగా గేట్ మీటింగ్

-కార్మికుల సమస్యల పరిష్కారానికి సీఐటీయూ అభ్యర్థి కె. రాజయ్యకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి



పటాన్‌చెరువు తెహెల్కా న్యూస్:

జేకే ఫెన్నర్ (ఇండియా) లిమిటెడ్ పరిశ్రమలో జరగనున్న యూనియన్ ఎన్నికల నేపథ్యంలో సీఐటీయూకు మద్దతుగా కార్మికులు గేట్ మీటింగ్ నిర్వహించారు.వేతనాలు, బోనస్ సమస్యల పరిష్కారానికి సీఐటీయూకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొంటూ సీఐటీయూ అధ్యక్ష అభ్యర్థి కె. రాజయ్యకు మద్దతు ఇవ్వాలని కోరారు. వేతనాల పెంపు, బోనస్ చెల్లింపులు, కార్మిక హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలని తెలిపారు. ఇతర యూనియన్లు హామీలను నిలబెట్టుకోవడం లేదని ఆరోపించారు. ఈ మీటింగ్‌లో కె. సాంబయ్య, ఆర్.ఎస్. రాజ్‌కుమార్, కె. ప్రవీణ్ రెడ్డి, సుదర్శన్, ఏ. నాయక్, వి. రాజు, డి. ధర్మారావు, ఎన్. కృష్ణ, ఏ. జయ రాజ్, కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లలో వెల్లివిరిసిన దీపావళి కాంతులు

-దీపావళి పండుగ జరుపుకున్న కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

(జనగామ నవంబర్ 9 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)



జనగామ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారికి నూతన వస్త్రాలు అందజేసి, స్వయంగా స్వీట్లు తినిపించి వారి ఆనందంలో పాలుపంచుకున్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేసి వారి జీవితాల్లో సంతోషాలు నింపడమే ఇందిరమ్మ ఇళ్ల లక్ష్యమని ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. కొమురవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ జనగామలో ఏ పేద కుటుంబం గుడిసెల్లో ఉండకూడదనే సంకల్పంతో ప్రతి నిరుపేదకు పక్కా ఇల్లు కల్పించేందుకు కృషి చేస్తున్నామని, నియోజకవర్గానికి అత్యధిక ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ప్రతాప్ రెడ్డి కోరుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తమ సొంతింటి కల నెరవేరి కొత్త ఇంట్లో దీపావళి జరుపుకోవడం పట్ల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేయగా, సామాన్య కుటుంబాలతో కలిసి నేతలు పండుగ జరుపుకోవడంపై పట్టణ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, వైటీడీఏ మెంబర్ లక్ష్మీనారాయణ నాయక్, స్థానిక కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

రాయదుర్గంలో ఘనంగా 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' సంబరాలు

-ఇందిరమ్మ టవర్స్ గ్రౌండ్ లాంచింగ్ - 484 మంది లబ్ధిదారుల హాజరు



హైదరాబాద్ తెహెల్కా న్యూస్:

రాయదుర్గం ప్రాంతంలో 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' సంబరాలను ఘనంగా నిర్వహించారు. దీపావళి పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకల్లో ఇందిరమ్మ టవర్స్ గ్రౌండ్ లాంచింగ్ కార్యక్రమాన్ని నిర్వహించగా 484 మంది లబ్ధిదారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఏఈ వాణి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. ప్రతి అర్హులైన కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తూ లాటరీ విధానం ద్వారా ఎంపికైన వారికి నిబంధనల ప్రకారం ప్లాట్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. మొదటి విడతలో కోర్ ఏరియాలో ప్లాట్ల కేటాయింపు చేపడతామని, లబ్ధిదారులు ప్రభుత్వ మార్గదర్శకాలకు సహకరి ంచాలని కోరారు. సొంతింటి కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలకు ఈ ప్రకటన ఊరటనిచ్చిందని, దీపావళి సంతోషంతో పాటు సొంతింటి కల నెరవేరు తుందనే నమ్మకం లబ్ధిదారుల్లో ఉత్సాహాన్ని నింపిం దని తెలిపారు.

హృదయపూర్వక కృతజ్ఞతలు

నవంబర్ 9 తెహెల్కా న్యూస్

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధిగా నన్ను ఎంపిక చేసినందుకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ గొప్ప బాధ్యతను నాకు అప్పగించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి, TPCC అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారికి, TPCC మీడియా చైర్మన్ గౌరవనీయులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు. అదేవిధంగా, AICC మీడియా మరియు ప్రచార విభాగం చైర్మన్ శ్రీ పవన్ ఖేరా గారికి, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ మల్లికార్జున ఖర్గే గారికి, శ్రీమతి సోనియా గాంధీ గారికి, శ్రీ రాహుల్ గాంధీ గారికి, శ్రీమతి ప్రియాంక గాంధీ



గారికి మరియు పార్టీకి చెందిన జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన నాయకుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడానికి నేను నిరంతరం కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను. పార్టీ సిద్ధాంతాలు, విధానాలు, ప్రజా సమస్యలు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను మీడియా వేదికగా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తాను. పార్టీ ఆదేశాలు, క్రమశిక్షణకు అనుగుణంగా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, పార్టీ ప్రతిష్ఠను మరింత పెంపొందించడానికి నా శక్తివంచన లేకుండా కృషి చేస్తాను. నాపై ఉంచిన ఈ నమ్మకాన్ని నా బాధ్యతగా భావిస్తూ, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అంకిత భావంతో పనిచేస్తానని మీ అందరికీ హామీ ఇస్తున్నాను. మరోసారి నాకు ఈ గొప్ప అవకాశం కల్పించిన ప్రతి ఒక్క నాయకుడికి మరియు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

హార్వెస్టర్ లీజు పేరుతో కిడ్నాప్.. రూ.10 లక్షల డిమాండ్!

తెహెల్కా న్యూస్ నవంబర్ 9 కామారెడ్డి ప్రతినిధి:

హార్వెస్టర్ యంత్రాలను లీజుకు ఇస్తామని నమ్మించి ఓ వ్యక్తిని కిడ్నాప్ చేసి, దాడి చేసి రూ.10 లక్షలు డిమాండ్ చేసిన నలుగురు నిందితులను దోమకొండ పోలీసులు అరెస్టు చేశారు. గతంలో జైలులో పరిచయమైన నిందితులు సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో పథకం ప్రకారం ఈ కిడ్నాప్‌కు పాల్పడినట్లు జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర వెల్లడించారు. నెల రోజుల పాటు నకిలీ పేరుతో పరిచయం కోనాపూర్ గ్రామానికి చెందిన చిందం మహేష్ (32) వరి కోత హార్వెస్టర్ యంత్రాలను లీజుకు తీసుకొని నడుపుతూ జీవనోపాధి పొందుతున్నాడు. ఈ క్రమంలో నిట్టూ నర్సింగరావు అనే నిందితుడు కరుణాకర్ రెడ్డి అనే నకిలీ పేరుతో, సిమ్ కార్డు ఉపయోగించి సుమారు నెల రోజుల పాటు మహేష్‌తో ఫోన్‌లో మాట్లాడాడు. హార్వెస్టర్ యంత్రాలను లీజుకు ఇస్తానని నమ్మించి అక్టోబర్ 22న మాట్లాడుకుందామని పిలిచాడు. అనంతరం నిందితులు కారులో కోనాపూర్ గ్రామానికి చేరుకొని హార్వెస్టర్ యంత్రాలు చూపిస్తామని చెప్పి మహేష్‌ను కారులో ఎక్కించుకొని కిడ్నాప్ చేశారు. కొంతదూరం వెళ్లిన తర్వాత అతడి ముఖానికి ఉన్ని టోపీని ముసుగులా తొడిగి, చేతులతో కొడుతూ, కాళ్లతో తన్నుతూ రూ.10 లక్షలు ఇవ్వాలని, లేకుంటే చంపేస్తామని బెదిరించారు. బాధితుడి వద్ద ఉన్న సెల్‌ఫోన్, పర్సులోని రూ.2,500 నగదును బలవంతంగా లాక్కున్నారు. నిందితులు నిద్రలోకి జారుకోగా తప్పించుకున్న బాధితుడు బాధితుడిని వివిధ ప్రాంతాల్లో కారులో తిప్పుతూ డబ్బులు తెప్పించాలని ఒత్తిడి చేశారు. ఈ క్రమంలో నిందితులు మద్యం సేవించి ఇందల్వాయి సమీపంలోని ఓ హోటల్ వద్ద కారు నిలిపి నిద్రలోకి జారుకోగా, ఇదే అదనుగా భావించిన మహేష్ వారి చెర నుంచి తప్పించుకొని ఇందల్వాయి బస్‌స్టాండ్‌కు చేరుకున్నాడు. అక్కడి నుంచి తన గ్రామస్థులకు సమాచారం అందించి, అనంతరం దోమకొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. మరోసారి కిడ్నాప్‌కు పథకం.. పోలీసులకు చిక్కిన నిందితులు గతంలో జైలులో పరిచయమైన నిట్టూ నర్సింగరావు, ఎరుగు నగేష్, చిందం శ్రీకాంత్ తదితరులు సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో కిడ్నాప్‌కు పథకం రూపొందించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. బాధితుడి కుటుంబ సభ్యుల కదలికలను గమనిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయాలను నిందితులకు చేరవేసే బాధ్యతను చిందం శ్రీకాంత్ తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మొదటిసారి కిడ్నాప్ నుంచి బాధితుడు తప్పించుకున్నప్పటికీ, అతడిని మరోసారి కిడ్నాప్ చేసి డబ్బులు వసూలు చేయాలని నిందితులు పథకం వేశారు. ఈ క్రమంలో నవంబర్ 9న తిరిగి అదే కారును అద్దెకు తీసుకొని కోనాపూర్ గ్రామ శివారులోని ఎల్లమ్మ గుడి వద్ద ఉండగా పోలీసులు అనుమానంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించారు. దీంతో కిడ్నాప్, దోపిడీ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు స్వాధీనం చేసుకున్న వస్తువులు కిడ్నాప్‌కు ఉపయోగించిన తెల్లరంగు మారుతి ఎర్టిగా కారు (టీఎస్ 16 ఈఎఫ్ 8889), బాధితుడి నుంచి అపహరించిన సెల్‌ఫోన్, నిందితుల నాలుగు సెల్‌ఫోన్లు, బాధితుడి ముఖానికి ముసుగుగా ఉపయోగించిన ఉన్ని టోపీ, ఒక ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



బిజినెస్

డాలర్‌పై రూపాయి జోరు.. ఒక్కరోజే 25 పైసలు బలోపేతం!



అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ పెరిగింది. సోమవారం ఉదయం ట్రేడింగ్‌లో 25 పైసలు లాభపడి 93.68 స్థాయికి చేరింది. అంత ర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గడం, విదేశీ పెట్టుబడుల ప్రవాహం మెరుగుపడటం, పశ్చి మాసియాలో ఉద్రిక్తతలు తగ్గవచ్చన్న ఆశలు రూపా యికి అండగా నిలిచాయి.గత వారం కూడా రూపా యి బలమైన ప్రదర్శన కనబరిచింది. 2026లోనే అత్యుత్తమ వారపు లాభాన్ని నమోదు చేస్తూ దాదాపు ఒక శాతం పుంజుకుంది. ఏప్రిల్ తర్వాత అత్యధిక స్థాయికి చేరింది. శుక్రవారం ఒక్కరోజే 43 పైసలు పెరిగి డాలర్‌తో పోలిస్తే 93.98 వద్ద ముగిసింది. సోమవారం డాలర్‌తో పోలిస్తే రూపాయి 93.90 సమీపంలో ప్రారంభమై 93.70 స్థాయిలో ట్రేడవుతోంది. రూపాయి పుంజుకోవడానికి విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు సుమారు 1.5 బిలియన్ డాలర్లు రావడం, అమెరికా డాలర్ బలహీనపడటం, చమురు ధరలు తగ్గడం కూడా దోహదపడ్డాయి. మరోవైపు సోమవారం బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్‌కు 98.17 డాలర్ల వద్ద ట్రేడవుతూ 0.15 శాతం తగ్గింది. ఇరాన్ అణు కార్యక్రమం, హర్ముజ్ జలసంధిపై చర్చల్లో గణనీయమైన పురోగతి సాధిస్తే మరిన్ని సైనిక దాడులు జరిగే అవకాశం లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వారాంతంలో సంకేతాలివ్వడం మార్కెట్ సెంటిమెంట్‌ను మెరుగు పరిచింది. అయితే అమెరికాలో ఉద్యోగ గణాంకాలు అంచనాలను మించడంతో ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు పెంచవచ్చన్న అంచనాలు బలపడ్డాయి. డిసెంబరులో వడ్డీ రేటు పెంపునకు 81 శాతం అవకాశముందని మార్కెట్లు అంచనా వేస్తున్నాయి.

సామాన్యుడిపై మరో భారం.. డిసెంబర్ నుంచి చికెన్, గుడ్ల ధరల మోత!



మాంసం ప్రియులకు ఇది మింగుడుపడని వార్త. రానున్న రోజుల్లో కోడిగుడ్డు, చికెన్ ధరలు భారీగా పెరగనున్నాయి. డిసెంబర్ 2026 నాటికి వీటి ధరలు 25 నుంచి 30 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని పౌల్ట్రీ పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తు న్నాయి. కోళ్ల దాణా ఖర్చులు విపరీతంగా పెరగడమే ఈ పెరుగుదలకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ప్రస్తుతం హోల్‌సేల్ మార్కెట్‌లో రూ. 6 నుంచి రూ. 7గా ఉన్న కోడిగుడ్డు ధర డిసెంబర్ నాటికి రూ. 7–8కి చేరవచ్చని భావిస్తున్నారు. అదేవిధంగా, స్కిన్ లెస్ చికెన్ కిలో ధర ప్రస్తుతం రూ. 225–250 ఉండగా, అది రూ. 260–275కి ఎగబాకే అవకాశం ఉంది. కోళ్ల దాణాలో కీలకమైన మొక్కజొన్న, నూకల ధరలు గత ఏడాదితో పోలిస్తే దాదాపు రెట్టింప య్యాయి. గతేడాది కిలో రూ. 18 ఉన్న మొక్కజొన్న ధర ఇప్పుడు రూ. 34కి చేరింది. ఇది డిసెంబర్ నాటికి రూ. 40కి చేరుతుందని రైతులు ఆందోళన చెందు తున్నారు. అలాగే, కిలో రూ. 14–15 ఉన్న నూకల ధర ప్రస్తుతం రూ. 31–32 వద్ద పలుకు తోంది.మొక్కజొన్నను అధికంగా పండించే మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో రుతుపవనాల లోటు, పంటను ఇథనాల్ ఉత్పత్తికి మళ్లించడం వంటి కారణాలతో దిగుబడి తగ్గింది. దీంతో దాణా ధరలు ఆకాశాన్నం టాయి. పెరిగిన ఖర్చుల భారాన్ని తట్టుకో లేక, చాలామంది రైతులు కోళ్లను పూర్తిగా పెరగక ముందే అమ్మేస్తున్నారు. దీనివల్ల డిసెంబర్–జనవరి నాటికి పౌల్ట్రీ ఉత్పత్తి 20 శాతానికి పైగా తగ్గుతుందని అంచనా. క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకల సమయంలో డిమాండ్ ఎక్కువగా ఉంటుంది కాబట్టి, ఆ సమయంలో ధరల ఒత్తిడి మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉంది.

అక్టోబర్‌లో అత్యధికంగా అమ్ముడైన టాప్-10 కార్లు ఇవే!



దేశీయ కార్ల విపణిలో మారుతి సుజుకి మరోసారి తన ఆధిపత్యాన్ని చాటుకుంది. 2026 అక్టోబర్ నెలలో అత్యధికంగా అమ్ముడైన కారుగా వ్యాగనార్ అగ్రస్థానంలో నిలిచింది. మరోవైపు మారుతి 'బ్రెజా' అనూహ్య వృద్ధిని నమోదు చేసింది. సుమారు 86 శాతం వృద్ధితో ఈ మోడల్ రెండో స్థానాన్ని కైవసం చేసుకుంది. ఫలితంగా ఇప్పటివరకు గట్టి పోటీనిస్తున్న టాటా నెక్సాన్ మూడో స్థానానికి పరిమితమైంది. అక్టోబర్ నెలలో అత్యధికంగా అమ్ముడైన టాప్–10 కార్ల జాబితాలో ఏకంగా ఏడు మారుతి సుజుకి మోడళ్లే ఉండటం విశేషం. అగ్రస్థానంలో వ్యాగనార్ ఈ ఏడాది అక్టోబర్‌లో మారుతి సుజుకి 23,747 వ్యాగనార్ యూనిట్లను విక్రయించింది. గతేడాది ఇదే నెలలో నమోదైన 18,970 యూనిట్లతో పోలిస్తే విక్రయాలు 25 శాతం వృద్ధి చెందాయి. దీంతో దేశంలో అత్యధికంగా అమ్ముడైన కారుగా వ్యాగనార్ తన అగ్రస్థానాన్ని పదిలం చేసుకుంది. పుంజుకున్న బ్రెజా.. నెక్సాన్ వెనుకంజ మారుతి బ్రెజా అమ్మకాల్లో భారీ పురోగతి సాధించింది. గతేడాది అక్టోబర్ గణాంకాలతో పోలిస్తే ఏకంగా 86 శాతం వృద్ధితో 22,436 యూనిట్లను విక్రయించి రెండో స్థానానికి చేరింది. కాగా, టాటా నెక్సాన్ 21,960 యూనిట్ల విక్రయాలతో మూడో స్థానానికి పరిమితమైంది. గతేడాదితో పోలిస్తే దీని విక్రయాలు ఒక శాతం మేర తగ్గుముఖం పట్టాయి. టాప్–10లో మారుతి హవా ఈ జాబితాలో నాలుగో స్థానంలో మారుతి బాలెనో (20,919), ఐదో స్థానంలో డిజైర్ (20,649), ఆరో స్థానంలో ఎర్టిగా (20,641) నిలిచాయి. టాటా పంచ్ 20,525 యూనిట్లతో ఏడో స్థానాన్ని దక్కించుకోగా, మారుతి ఫ్రాంక్స్ 20,014 యూనిట్లతో ఎనిమిదో స్థానంలో ఉంది. హ్యుందాయ్ క్రెటా 19,353 యూనిట్ల విక్రయాలతో తొమ్మిదో స్థానాన్ని సాధించింది. ఇక 18,866 యూనిట్ల విక్రయాలతో మారుతి స్విఫ్ట్ పదో స్థానంలో నిలిచింది. స్విఫ్ట్ విక్రయాలు గతేడాదితో పోలిస్తే 21 శాతం పెరగడం గమనార్హం.

41 ఏళ్ల వయసులో సెంచరీ.. జింబాబ్వే క్రికెటర్ ఘనత
తొలి ఇన్నింగ్స్ రికార్డు రెండో ఇన్నింగ్స్ కే బద్దలు!



జింబాబ్వే సీనియర్ బ్యాటర్ క్రెయిగ్ ఇర్విన్ అంతర్జా తీయ టెస్టు క్రికెట్‌లో అరుదైన ఘనత సాధించాడు. వయసు అనేది కేవలం అంకె మాత్రమేనని ఘనంగా చాటిచెప్పాడు. 41 ఏళ్ల వయసులో బ్యాట్ ఝుళి పించి టెస్టు క్రికెట్‌లో అద్భుత సెంచరీ సాధించాడు. షార్జా క్రికెట్ స్టేడియంలో ఆఫ్ఘనిస్థాన్‌తో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో ఎర్విన్ ఈ అరుదైన ఘనతను అందుకుని సరికొత్త చరిత్ర సృష్టించాడు. తద్వారా టెస్టు క్రికెట్ చరిత్రలోనే సెంచరీ సాధించిన అత్యంత పెద్ద వయస్కుడైన జింబాబ్వే ఆటగాడిగా ఇర్విన్ సరికొత్త రికార్డు నెలకొల్పాడు. ఇర్విన్ 41 ఏళ్ల 82 రోజుల వయసులో తన టెస్టు కెరీర్‌లో 5వ శతకాన్ని నమోదు చేశాడు. విశేషమేమిటంటే, ఇదే టెస్టు మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో సీనియర్ ఆటగాడు బ్రెండన్ టేలర్ సాధించిన రికార్డును ఇర్విన్ రెండో ఇన్నింగ్స్‌లోనే బద్దలు కొట్టాడు. ప్రస్తుత శతాబ్దంలో (21వ శతాబ్దం) టెస్టుల్లో సెంచరీ సాధించిన రెండో అత్యంత పెద్ద వయస్కుడైన ఆటగాడిగా కూడా ఇర్విన్ రికార్డుల్లోకెక్కాడు. ఈ జాబితాలో పాకిస్థాన్ మాజీ సారథి మిస్బా ఉల్ హక్ అగ్రస్థానంలో ఉన్నాడు. మిస్బా 2016లో లార్డ్స్ మైదానంలో ఇంగ్లండ్‌పై 42 ఏళ్ల 47 రోజుల వయసులో 114 పరుగులు చేశాడు. అంతేకాకుండా, ఇదే ఇన్నింగ్స్ ద్వారా ఇర్విన్ టెస్టుల్లో 2,000 పరుగుల మైలురాయిని కూడా చేరుకున్నాడు. జింబాబ్వే తరఫున ఈ మార్కును దాటిన ఏడో బ్యాటర్‌గా గుర్తింపు పొందాడు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే, బ్యాటర్ల ఆధిపత్యం కొనసాగిన ఈ పోరు డ్రా దిశగా ముగుస్తోంది. తొలి ఇన్నింగ్స్‌లో జింబాబ్వే జట్టు 504 పరుగుల భారీ స్కోరు సాధించింది. బ్రెండన్ టేలర్ 168 బంతుల్లో 131 పరుగులు చేయగా, కెప్టెన్ బ్రయాన్ బెన్నెట్ 128 పరుగులతో రాణించారు. వెస్లీ మధెవెరె అర్ధసెంచ రీతో ఆకట్టుకున్నారు. దీనికి సమాధానంగా ఆఫ్ఘని స్థాన్ తమ మొదటి ఇన్నింగ్స్‌లో 514 పరుగులు చేసి, 10 పరుగుల స్వల్ప ఆధిక్యాన్ని దక్కించుకుంది. ఆఫ్ఘన్ ఇన్నింగ్స్‌లో సెదిఖుల్లా అటల్ (105), రహ్మానుల్లా జద్రాన్ (113), కెప్టెన్ రహ్మత్ షా (173) అద్భుత సెంచరీలతో చెలరేగారు.

ఖవాజా చెప్పిందంతా నూటికి నూరు శాతం నిజం.. 'శాండ్‌పేపర్ గేట్'పై నోరు విప్పిన వార్నర్



ఆస్ట్రేలియా క్రికెట్‌ను కుదిపేసిన 2018 శాండ్‌పేపర్ గేట్ వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. ఈ ఘటనపై ఎనిమిదేళ్లుగా మౌనంగా ఉన్న ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ డేవిడ్ వార్నర్, ఎట్టకేలకు తన మౌనాన్ని వీడాడు. ఈ వివాదంపై ఇటీవల ఉస్మాన్ ఖవాజా చేసిన వ్యాఖ్యలకు పూర్తి మద్దతు ప్రకటి ంచాడు. ఖవాజా చెప్పిందే నూటికి నూరు శాతం నిజమని, నిజానిజాలు బయటకు రావాల్సిన సమ యం ఆసన్నమైందని వార్నర్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఈ మేరకు తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియోను పంచుకున్నాడు. దర్యాప్తు ఓ ప్రహసనం ఈ వివాదంపై అప్పట్లో జరిగిన విచారణ ప్రక్రియను వార్నర్ తీవ్రంగా తప్పుబట్టాడు. అది లోపభూ యిష్ఠంగా, హడావుడిగా జరిగిందని ఆరోపించాడు. "ఈ అంశంపై మాట్లాడి ఎనిమిదేళ్లు అవుతోంది. ఉస్మాన్ ఖవాజాకు నా పూర్తి మద్దతు ప్రకటిస్తున్నాను. నువ్వు చెప్పింది 100 శాతం నిజం. ఇప్పుడు అందరికీ నిజం తెలిసింది. ఎనిమిదేళ్ల తర్వాత ఎందుకు మాట్లాడుతున్నారని కొందరు ప్రశ్నిస్తు న్నారు. కానీ ఇది ఉస్మాన్ కథ, అతను నమ్మిన విషయం. అప్పట్లో కామెరాన్ బాన్‌క్రాఫ్ట్ పక్కనే ఉస్మాన్ కూర్చున్నాడు. కానీ అతడిని విచారించలేదు. ఇది ఎలాంటి సమగ్ర విచారణో నాకైతే అర్థం కావడం లేదు" అని వార్నర్ నిలదీశాడు. కుటుం బంపై తీవ్ర ప్రభావం వివాదం తన కుటుంబంపై చూపిన ప్రభావం గురించి వార్నర్ భావోద్వేగంగా మాట్లాడాడు. ఇటీవలే తన కుమార్తెలకు ఈ ఘటన గురించి వివరించాల్సి వచ్చిందని తెలిపాడు. "గత రెండు రోజులుగా నా కుమార్తెలకు అసలేం జరిగిందో వివరిస్తున్నాను. ముఖ్యంగా నా 12 ఏళ్ల కుమార్తె ఐవీ, అప్పట్లో మా చుట్టూ అన్ని కెమెరాలు ఎందుకున్నాయని, మేం టీవీలో ఎందుకు ఏడ్చామని అడిగింది. అది చెప్పడం చాలా కష్టంగా అనిపిం చింది.

స్పోర్ట్స్

గంభీర్ కీలక నిర్ణయం.. రెండుగా విడిపోనున్న టీమిండియా కోచింగ్ బృందం!



న్యూజిలాండ్ పర్యటనలో టీమిండియా కోచింగ్ సిబ్బంది రెండుగా విడిపోనుంది. వన్డేలు, టెస్టు సిరీస్‌లకు వేర్వేరుగా సన్నద్ధమయ్యేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. నవంబర్ 10న హామిల్టన్‌లో జరిగే మూడో వన్డే తర్వాత ఈ మార్పులు చోటుచేసుకోనున్నాయి. అయితే తుది నిర్ణయం ఇంకా ఖరారు కాలేదని బ్యాటింగ్ కోచ్ సితాన్షు కొటక్ వెల్లడించాడు.ప్రస్తుత ప్రణాళిక ప్రకారం.. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, స్పిన్ బౌలింగ్ కోచ్ సాయిరాజ్ బహుతులే వన్డే జట్టుతోనే కొనసాగనున్నారు. మిగిలిన రెండు వన్డేల కోసం జట్టుతో కలిసి మౌంట్ మాంగనూయికి వెళ్లనున్నారు. మరోవైపు బ్యాటింగ్ కోచ్ సితాన్షు కొటక్, ఫాస్ట్ బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ టెస్టు జట్టుతో కలిసి వెల్లింగ్టన్‌కు వెళ్లనున్నారు. అక్కడ టెస్టు సిరీస్‌కు సన్నాహక శిబిరంలో పాల్గొంటారు. 2027లో వన్డే ప్రపంచకప్ జరగనున్న నేపథ్యంలో ఆ ఫార్మాట్‌పైనా ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉందని కొటక్ తెలిపాడు. గంభీర్ వన్డే జట్టుతో ఉండే అవకాశం ఉందని, అయితే తుది నిర్ణయం ఆయనే తీసుకుం టారని చెప్పారు. ప్రణాళికలో మార్పులు ఉండొచ్చని స్పష్టం చేశాడు.
ఇక టెస్టు సిరీస్ కోసం భారత ఆటగాళ్ల ప్రాక్టీస్ సెషన్ నవంబర్ 11న ప్రారంభం కానుంది. తొలి టెస్టు నవంబర్ 19న వెల్లింగ్టన్‌లో మొదల వుతుంది. ఈలోగా ఐదు నుంచి ఆరు ప్రాక్టీస్ సెషన్లు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. న్యూజిలాండ్ పరిస్థితులకు అలవాటు పడటం తో పాటు ఆటగాళ్ల ఫిట్‌నెస్, పని భారంపై దృష్టి పెట్టనున్నారు.వన్డే జట్టు నుంచి గుర్నూర్ బ్రార్, ఆకిబ్ నబీ, అర్ష్‌దీప్ సింగ్ కూడా టెస్టు జట్టుకు సహకరించేందుకు న్యూజిలాండ్‌లోనే ఉండనున్నారు.

‘అలియాస్ రుక్మిణి’ షూటింగ్ పూర్తి సరికొత్తగా నితిన్ లుక్





నితిన్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా వినోదాత్మక చిత్రం ‘అలియాస్ రుక్మిణి’ షూటింగ్ విజయవంతంగా పూర్తయింది. మురళీకాంత్ దేవసోత్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ మొత్తం ముగిసినట్లు నిర్మాణ సంస్థ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ స్పష్టం చేశారు. ఈ చిత్రాన్ని నేచురల్ స్టార్ నాని సమర్పిస్తుండగా, యునానిమస్ ప్రొడక్షన్స్ పతాకంపై దీప్తి ఘంటా నిర్మిస్తున్నారు. “అలియాస్ రుక్మిణి షూటింగ్ పూర్తయింది. మరో 25 రోజుల్లో ఎన్నో చెప్పలేని అందమైన భావోద్వేగాలతో కూడిన ఈ చిత్రాన్ని థియేటర్లలో వేడుకగా జరుపుకుందాం” అని నిర్మాణ సంస్థ పేర్కొంది. దీపావళి పండుగకు ముందు ఈ చిత్రం నుంచి నితిన్ పాత్రకు సంబంధించిన ప్రత్యేక వీడియోను మేకర్స్ విడుదల చేశారు. ఇందులో ఆయన ‘యంగ్ కృష్ణ’ అనే పాత్రలో కనిపించనున్నారు. ఈ వీడియోను పంచుకుంటూ, “ప్రతి ప్రేమకథకు ఒక ‘ముందు’ కథ ఉంటుంది. యంగ్ కృష్ణ.. ఓ కలలు కనే యువకుడు. ఇందులో నన్ను సరికొత్తగా చూస్తారు” అని నితిన్ పేర్కొన్నారు. రుక్మిణి ఆయన జీవితంలోకి రాకముందు కృష్ణ జీవితం ఎలా ఉండేదో ఈ వీడియో ద్వారా పరిచయం చేశారు. ఇందులో రుక్మిణి పాత్రలో ఆఫియా సయ్యద్ కనిపించనున్నారు. గతంలో విడుదలైన ఈ సినిమా టైటిల్ టీజర్ కూడా ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేకెత్తించింది. ఆ టీజర్‌లో నటుడు నాని, దర్శకుడు మురళీ మధ్య జరిగే కథా చర్చ ఆకట్టుకుంది. కృష్ణ కథ అని చెప్పి, రుక్మిణి రాసిన పుస్తకాలను ప్రస్తావించగా.. కుర్చీలో కూర్చుని నిద్రపోతున్న నితిన్ మేల్కొని “రుక్మిణి నా భార్య” అని చెప్పే డైలాగ్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కాన్సెప్ట్ విన్న నాని ఎంతో ఇంప్రెస్ అయ్యి, షూటింగ్ ఎప్పుడు మొదలుపెడదామని ఉత్సాహం చూపించడం టీజర్‌లో కనిపించింది. ఈ సినిమాకు ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. జోమన్ టి. జాన్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహించగా, విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్నారు. సృజన అడుసుమిల్లి ఎడిటర్‌గా, రేఖ బొగ్గరపు కాస్ట్యూమ్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి రమణ మాధవరం సహ దర్శకత్వం వహించారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం డిసెంబర్ 4న వెండితెరపై ప్రేక్షకులను పలకరించనుంది.

ఫేక్ కాస్టింగ్ కాల్స్‌పై కమల్ హాసన్ నిర్మాణ సంస్థ రాజ్ కమల్ ఫిల్మ్స్ కీలక హెచ్చరిక

లోకనాయకుడు కమల్ హాసన్ నిర్మాణ సంస్థ ‘రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్’ (ఆర్‌కేఎఫ్ఐ) నకిలీ కాస్టింగ్ కాల్స్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కమల్ హాసన్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం ‘సండియార్’ సెట్స్‌పైకి వెళ్లిన మరుసటి రోజే నిర్మాణ సంస్థ ఈ కీలక ప్రకటన విడుదల చేసింది. తమ సినిమాల కోసం ఎలాంటి కాస్టింగ్ ఏజెంట్లను నియమించలేదని స్పష్టం చేస్తూ, సంస్థ పేరును అక్రమంగా వాడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఈ మేరకు నిర్మాణ సంస్థ తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక ప్రకటనను విడుదల చేసింది. “రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ తమ చిత్రాల కోసం ఎలాంటి కాస్టింగ్ ఏజెంట్లను నియమించలేదని స్పష్టం చేస్తున్నాం. నటనలో అవకాశాల పేరుతో మీకు వచ్చే ఈమెయిల్లు, మేసేజ్‌లు, సోషల్ మీడియా పోస్టులను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దు. ఎవరైనా అనుమతి లేకుండా రాజ్ కమల్ ఫిల్మ్స్ పేరును ఉపయోగిస్తే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం” అని స్పష్టం చేసింది. గత ఏడాది కూడా నకిలీ కాస్టింగ్ కాల్స్‌పై నిర్మాణ సంస్థ రెండుసార్లు ప్రజలను హెచ్చరించింది. ముఖ్యంగా గత ఏడాది నవంబర్‌లో కూడా ఇలాంటి ఒక ప్రకటననే సంస్థ జారీ చేసింది.ా నీ పరిశ్రమలో నకిలీ కాస్టింగ్ కాల్స్ సమస్య కేవలం రాజ్ కమల్ ఫిల్మ్స్‌కే పరిమితం కాలేదు. గతంలో పలు ఇతర అగ్ర నిర్మాణ సంస్థలు సైతం ఇలాంటి మోసపూరిత పోస్టులపై స్పందించాల్సి వచ్చింది. సినిమాల్లో నటించాలనే ఆశతో ఉండే యువత, ఔత్సాహిక నటులను లక్ష్యంగా చేసుకుని కొందరు సైబర్ నేరగాళ్లు ఇలాంటి నకిలీ ఆడిషన్ పోస్టులతో మోసాలకు పాల్పడుతున్నట్టు తేలింది. ఈ నేపథ్యంలో సినీ ప్రియులు, కళాకారులు అప్రమత్తంగా ఉండాలని, కేవలం నిర్మాణ సంస్థల అధికారిక వేదికల నుంచి వచ్చే ప్రకటనలను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని పరిశ్రమ వర్గాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.



‘పుష్ప 2’, ‘ధురంధర్ 2’ రికార్డులు బ్రేక్.. బుకింగ్స్‌లో ‘రామాయణ’ సంచలనం!

భారత సినీ చరిత్రలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిన ‘రామాయణ: పార్ట్ 1’ చిత్రం సంచలనాలు సృష్టిస్తోంది. రణ్‌బీర్ కపూర్, యశ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా, టికెట్ అమ్మకాల్లో సరికొత్త ఆల్-టైమ్ రికార్డును నెలకొల్పింది. ముఖ్యంగా ఆన్‌లైన్ టికెటింగ్ ప్లాట్‌ఫామ్ ‘బుక్‌మైషో’లో గంట వ్యవధిలో అత్యధిక టికెట్లు అమ్ముడైన సినిమాగా నిలిచి, ఇప్పటివరకు ఉన్న అన్ని రికార్డులను బద్దలు కొట్టింది.విడుదలకు ముందు ‘ధురంధర్ 2’ చిత్రంతో పోలిస్తే ‘రామాయణ’కు అడ్వాన్స్ బుకింగ్స్ కొంత బలహీనంగానే మొదలయ్యాయి. అయితే, సినిమా విడుదలైన తర్వాత మంచి స్పందనతో పుంజుకుంది. దీపావళి పండుగ సెలవులు ఈ చిత్రానికి భారీగా కలిసొచ్చాయి. సినిమా విడుదలైన ఐదవ రోజైన ఇవాళ ఉదయం 9 నుంచి 10 గంటల మధ్య కేవలం గంట వ్యవధిలో 1.10 లక్షల టికెట్లు అమ్ముడయ్యాయి. 2023 ఆగస్టు నుంచి అందుబాటులో ఉన్న గంటలవారీ ట్రాకింగ్ రికార్డుల్లో ఈ ఘనత సాధించిన తొలి భారతీయ చిత్రంగా ‘రామాయణ’ నిలిచింది. ఇప్పటివరకు ఈ రికార్డు రణ్‌వీర్ సింగ్ నటించిన ‘ధురంధర్ 2’ (1.09లక్షలు) పేరిట ఉండేది. అంతకుముందు అల్లు అర్జున్ ‘పుష్ప 2’ (1.07లక్షలు) పేరిట ఉన్న రికార్డును ‘ధురంధర్ 2’ అధిగమించింది. ఇప్పుడు ఆ రెండు చిత్రాల రికార్డులను ‘రామాయణ’ చెరిపేసి అగ్రస్థానానికి చేరింది. దీపావళి సెలవుల కారణంగా నిన్నటి కంటే ఈ రోజు టికెట్ అమ్మకాలు ఏకంగా 67% పెరగడం విశేషం. విడుదలైన మొదటి నాలుగు రోజులూ ప్రతిరోజూ 1 మిలియన్ (10 లక్షలకు పైగా) బుక్‌మైషో బుకింగ్స్ సాధించిన ఆరో భారతీయ చిత్రంగా కూడా ‘రామాయణ’ నిలిచింది.



అడవిలో కాలుపెడితే అదృశ్యమే: ఓటీటీలో ‘ది వన్’



అది ఒక దట్టమైన అడవి .. పొద్దుపోయిన తరువాత ఆ అడవి వైపు ఎవరూ వెళ్లరు. ఏం కాదులే అంటూ అటుగా వెళ్లిన వాళ్లెవరూ తిరిగి రాలేదు. అడవిలో వనదేవత విహరిస్తూ ఉంటుందనీ .. ఆ సమయంలో ఎవరైనా అటుగా వెళితే చంపేస్తుందని అంతా భావిస్తుంటారు. అలాంటి పరిస్థితులలో ‘రిషి’ తన భార్య ‘మమత’ను తీసుకుని ఆ గ్రామానికి చేరుకుంటాడు. తన పూర్వీకులకు సంబంధించిన ఆస్తిపాస్తులను అమ్ముకుని వెళ్లడానికి వస్తాడతను. తాను వచ్చిన పనిని పూర్తి చేయడానికి అడ్డుగా ఉన్న అడవిని టచ్ చేయడానికి అతను సిద్ధపడతాడు. ఆ గ్రామస్తులంతా కూడా ఆ అడవి వనదేవత నివాసమనీ, అలాంటి అడవి జోలికి వెళితే వనదేవతకి ఆగ్రహం కలుగుతుందని రిషికి చెబుతారు. అదంతా ఒక మూఢనమ్మకం అని భావించిన రిషి లైట్ తీసుకుంటాడు. తాను అనుకున్న పనిని పూర్తి చేసే తిరిగి వెళ్లాలని నిర్ణయించుకుంటాడు. అప్పటి నుంచి అతనికి ఎలాంటి చిత్రమైన అనుభవాలు ఎదురవుతాయి? దాంతో అతను తన నిర్ణయాన్ని మార్చుకుంటాడా? మూర్ఖంగా ముందుకు వెళతాడా? అనేది కథ. ఈ కథ అంతా కూడా ‘ది వన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్’ అనే సినిమాకి సంబంధించినది. అడ్వెంచర్ తో ముడిపడిన హారర్ యాక్షన్ మూవీ ఇది. ఏక్తా కపూర్ – శోభా కపూర్ నిర్మించిన ఈ సినిమాకి, దీపక్ మిశ్రా దర్శకత్వం వహించాడు. సిద్ధార్థ్ మల్హోత్రా – తమన్నా ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సినిమా, సెప్టెంబర్ 25వ తేదీన థియేటర్లకు వచ్చింది. అమిత్ త్రివేది – సామ్ సీఎస్ నేపథ్య సంగీతాన్ని సమకూర్చిన ఈ సినిమా, ఈ నెల 6వ తేదీ నుంచి అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ అవుతోంది.

PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com